www.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

ఆదిలాబాద్

16

సోమవారం 28 ఆగస్టు 2017



పర్యావరణ పరిరక్షణ దిశగా యువత

- కాలుష్య నివారణ కోసం ఏటా మట్టి గణపతులను ప్రతిష్ఠిస్తున్న ఇచ్చోడ, బజార్‌హత్నూర్ వాసులు
- పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న యువజన సంఘాల సభ్యులు



బజార్‌హత్నూర్‌లో మట్టి గణపతిని పూజిస్తున్న యూత్ సభ్యులు

4

- జిల్లాలో స్వచ్ఛతపై కొరవడిన అవగాహన
- మొక్కుబడిగా మరుగుదొడ్ల నిర్మాణ పనులు
- సకాలంలో బిల్లులు అందక ఆసక్తి చూపని లబ్ధిదారులు
- నిర్మించినా.. నీటి వసతి లేక నిరుపయోగమే..
- పట్టించుకోని అధికార యంత్రాంగం

జాప్యం!



నార్నూర్ మండలంలో గిరిజన గ్రామం



బేల మండలంలో నిర్మాణ దశలో ఉన్న మరుగుదొడ్డి



తలమడుగు మండలంలో మరుగుదొడ్డి ఇలా..

6 స్వచ్ఛ తెలంగాణ

ఆంధ్రజ్యోతి ఫోకస్

జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. మరుగుదొడ్డి నిర్మాణం కోసం గుంతలు తవ్వినా.. పునాదుల్లోనే పూడుక పోతున్నాయి. 2016-17 సంవత్సరానికి గాను జిల్లాకు దాదాపుగా 27వేల మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12వేల చొప్పున నిధులు మంజూరు చేసింది. కానీ, ఇప్పటి వరకు జిల్లాలో వెయ్యిలోపే మరుగుదొడ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తి కావడం గమనార్హం. కాగా, కొన్ని గ్రామాల్లో తాగునీటి కోసమే ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మరుగుదొడ్డి నిర్మాణం ఎలా సాధ్యమన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. గతంలో మరుగుదొడ్డి లేని వారికి ప్రభుత్వ పథకాలు అందవని ప్రచారం జరిగినా.. పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు కనిపించడం లేదు.

సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వాలు

- ఉభయ రాష్ట్రాల్లో ఆదివాసీలకు అన్యాయం
- ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ఆదివాసీల మరణాలు
- మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ

గడిచిన రెండేళ్లలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల సంక్షేమాన్ని మరిచి పోయాయని, దీంతో వారి జీవన విధానం మరీ దయనీయంగా మారిందని మానవహక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో మానవహక్కుల వేదిక 6వ ఉమ్మడి జిల్లా మహాసభను నిర్వహించారు. దీనికి వీఎస్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

2



మాట్లాడుతున్న ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ

బలహీన వర్గాల సంక్షేమానికి కృషి



అంబేద్కర్, అన్నబాహు సాఠే చిత్ర పటాల వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి

- మహనీయుల ఆశయాలను నెరవేరుస్తాం
- బడుగు బలహీన వర్గాల వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు, మూడెకరాల సాగు భూమి
- జిల్లా కేంద్రంలో అన్నబాహుసాఠే విగ్రహ ఏర్పాటుకు చర్యలు
- అన్నబాహుసాఠే జయంతి వేడుకల్లో మంత్రి జోగు రామన్న వెల్లడి

6

కమర్షియల్ కో ఆపరేటీవ్!

- వాణిజ్య రంగంలోకి సహకార సంఘాలు
- రైస్‌మిల్లుల ఏర్పాటుకు నాలుగు సంఘాల ఎంపిక
- 'తాళ్లరాంపూర్' బాటలో వ్యాపారాల విస్తరణ
- తుది దశలో సంఘాల కంప్యూటరీకరణ



కడెం మండలంలోని పాండ్వపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

ఇప్పటి వరకు రైతులకు సేవలందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఇక పూర్తిస్థాయి వాణిజ్యం వైపు అడుగులు వేయబోతున్నాయి. గత కొంతకాలం నుంచి ధాన్యం కొనుగోళ్ళు , ఎరువులు, విత్తనాల అమ్మకాలు, పంట రుణాలు లాంటి వ్యవహారాలను నిర్వహిస్తున్న ఈ సహకార సంఘాలను ఇక వ్యాపార వాణిజ్య కేంద్రాలుగా తీర్చిదిద్దబోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగ పటిష్టం కోసం చేపడుతున్న వాణిజ్య సంస్కరణల్లో భాగంగా ఈ ప్రక్రియ రూపుదిద్దుకోబోతోంది.

కాగా, నిర్మల్ జిల్లాలో మొత్తం 17 ప్రాథమిక సహకార సంఘాలు సేవా కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. అయితే కొద్ది రోజుల క్రితం ఈ సంఘాలను ఆర్థికంగా పరిపుష్టం చేసేందుకు నిజామాబాద్, కరీంనగర్, జిల్లాలోని సహకార సంఘాల కార్యకలాపాల అధ్యయం కోసం పర్యటనలు నిర్వహించారు. దీని ఆధారంగా నిజామాబాద్ జిల్లాలోని మోర్తాడ్ మండలం తాళ్లరాంపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనసాగిస్తున్న వాణిజ్య వ్యవహారాలు తెరపైకి వచ్చాయి. ఇక్కడి కార్యకలాపాలపై కొన్ని ఎంపిక చేసినే సంఘాల సభ్యులు, జిల్లా సహకార అధికారులు అధ్యయనం చేశారు. దీంతో ఇక్కడి సహకార సంఘాలను అదే భాటలో నడిపించాలని నిర్ణయించారు. తాళ్లరాంపూర్ సొసైటీ వినూత్న రీతిలో రైతులకు సేవలందిస్తూనే వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తూ లాభాల బాటలో నడుస్తున్నాయి. ఇక్కడి కొన్ని సొసైటీలు స్వయంగా రైస్‌మిల్లులు ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. ఈ మిల్లుల్లో మిల్లింగ్ ద్వారా వచ్చే బిపిటి బియ్యాన్ని నిర్మల్, భైంసా, ఖానాపూర్ తదితర పట్టణాల్లో విక్రయిస్తున్నారు. దీని కోసం గానూ ఇక్కడి వ్యాపారులతో అక్కడి సంఘాలు ఎంవోయూ సైతం చేసుకుంటుండడం విశేషం. అలాగే అక్కడి సంఘం మనీ ట్రాన్స్‌ఫర్ , ఇన్సూరెన్స్ వ్యాపారం కూడా నిర్వహిస్తున్నాయి. ఇలాంటి వాణిజ్య కార్యకలాపాల కారణంగా ఆ సంఘాలు లాభాలు గడిస్తున్నాయి. అదే భాటలో నిర్మల్ జిల్లా సహకార రంగాన్ని నిలిపేందుకు అధికారులు పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నాయి.

రైస్‌మిల్లుల ఏర్పాటుకు 4 సంఘాల ఎంపిక

జిల్లాలో మొత్తం 17 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుండగా అందులో నుంచి నాలుగు సంఘాలను రైస్‌మిల్లుల ఏర్పాటుకు ఎంపిక చేశారు. నిర్మల్‌లోని ఎఫ్ఎస్‌సిఎస్ (రైతు సేవా సహకార సంఘం) తో పాటు కడెం మండలంలోని పాండ్వపూర్ సొసైటీ , ముథోల్ మండలంలోని బిద్రెల్లి సొసైటీ, నిర్మల్ మండలంలోని మంజులాపూర్ సొసైటీలను ఎంపిక చేశారు. అయితే ఈ సొసైటీలు రైస్ మిల్లుల ఏర్పాటుకు మూడు ఎకరాల స్థలాన్ని సేకరించాల్సి ఉంటుంది. స్థలం అందులో ఉన్న సంఘాలకు సహకార శాఖ అన్ని రకాల సహకారం అందించి మిల్లుల ఏర్పాటుకు తోడ్పాటునందించనుంది. సాంకేతిక పరమైన సహకారంతో పాటు ఆర్థిక పరమైన తోడ్పాటును అందించి మిల్లులు స్థాపనకు సహకార శాఖ సిద్దం కానుంది.

ఇతర వ్యాపారాల వైపు దృష్టి

మూస పద్ధతిలో కాకుండా తమ కార్యకలాపాలు విస్తరించేందుకు జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలన్నీ సిద్ధమవుతున్నాయి. దీని కోసం గాను జిల్లా సహకార శాఖ అధికారులు సంఘాల సభ్యులను సన్నద్ధం చేస్తున్నాయి. మొదట ప్రయోగాత్మకంగా నాలుగు సొసైటీల పరిధిలో రైస్‌మిల్లులను ఏర్పాటు చేయనున్నారు. అలాగే మొత్తం 17 సొసైటీల్లో ప్రస్తుత కార్యకలాపాలకు తోడుగా మనీ ట్రాన్స్‌ఫర్, ఇన్సూరెన్స్ వ్యాపారాలను నిర్వహించాలని బావిస్తున్నారు. దీనికి తోడుగా స్థలాలు అందుబాటులో ఉన్న సొసైటీలను పంక్షన్ హాల్‌లు కూడా ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించనున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాల విక్రయాలు, ధాన్యం కొనుగోలు, ట్రాక్టర్‌లు, ఇతర వ్యవసాయ పనిముట్లకు ఆర్థిక సహకారం అందిస్తున్న సంఘాలు అందుబాటులో ఉన్న అన్ని రకాల వ్యాపారాలను చేపట్టాలని నిర్ణయించాయి.

పెట్రోల్ బంక్‌లు సైతం..

రోడ్డుకు ఆనుకొని గాని , సమీపంలో గాని స్థలాలున్న సంఘాలను పెట్రోల్ బంక్ ఏర్పాటు దిశగా ప్రోత్సహించనున్నారు. అయితే పెట్రోల్ బంక్‌ల మంజూరు వ్యవహారం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండడంతో కొన్ని పాలన పరమైన, సాంకేతిక పరమైన ఇబ్బందులు తలెత్తవచ్చు. దీని కోసం జిల్లా అధికారులు రాష్ట్ర సహకార శాఖకు ప్రణాళికలతో కూడిన నివేదికలను అందించాయి. ఈ నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సర్కారుతోనూ, అలాగే ప్రభుత్వ రంగంలోని వివిధ పెట్రో సంస్థలతోను సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఈ సంప్రదింపులు ఫలిస్తే సహకార రంగంలో పెట్రోల్ బంక్‌లు వెలిసే అవకాశాలున్నాయి.

తాళ్లరాంపూర్ సొసైటీ స్ఫూర్తిగా..

నిజామాబాద్ జిల్లా తాళ్లరాంపూర్ గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్వహిస్తున్న వాణిజ్య కార్యకలాపాలను నిర్మల్ జిల్లా సహకార శాఖ స్ఫూర్తిగా తీసుకొంటుంది. ఇక్కడి సంఘం నిర్వహిస్తున్న వ్యాపారాలన్ని లాభసాటిగా కొనసాగుతున్నాయి. అదేబాటలో జిల్లాను కూడా నడిపించాలని నిర్ణయించారు. దీని కోసం గాను సంఘాల కార్యవర్గాలు, సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారు. రైస్‌మిల్లులు, పెట్రోల్ బంక్‌లు, పంక్షన్ హాల్‌లు, మనీ ట్రాన్స్‌ఫర్, ఇన్సూరెన్స్ లాంటి వ్యాపారాలను సంఘాలు చేపట్టనున్నాయి. ఇందులో భాగంగానే తాళ్లరాంపూర్ సంఘం కార్యకలాపాలను సహకార శాఖ అధికారులు పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి ఆ దిశగా అడుగులు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

17 సంఘాల కంప్యూటరీకరణ

జిల్లాలోని 17 ప్రాథమిక సహకార సంఘాలు కంప్యూటరీకరణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. కొన్ని సంఘాల్లో కంప్యూటరీకరణ పనులు పూర్తయ్యాయి. మిగతా సంఘాల్లో కంప్యూటరీకరణ పనులు పూర్తి కాబోతున్నాయి. కంప్యూటరీకరణ ద్వారా సంఘాల కార్యకలాపాలు, సభ్యుల వివరాలు, సాగు లాభాల వివరాలు అందుబాటులోకి వస్తున్నాయి. అంతేకాకుండా కంప్యూటరీకరణ పూర్తయితే వాణిజ్య కార్యకలాపాలకు అన్ని రకాల ఆటంకాలు తొలగిపోనున్నాయంటున్నారు.

సంఘాలను బలోపేతం చేస్తాం

- సూర్యచంద్ర రావు, జిల్లా సహకార అధికారి



ఈ విషయమై జిల్లా సహకార శాఖ అధికారి సూర్య చంద్రరావును సంప్రదించగా నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తాళ్ళరాంపూర్ ప్రాథమిక సహకార సంఘం తరహాలో సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మొదటి దశగా ప్రయోగాత్మంగా నిర్మల్ జిల్లాలోని ఎఫ్ఎస్‌సిఎస్ నిర్మల్, పాండ్వపూర్, మంజులాపూర్, బిద్రెల్లీ ప్రాథమిక సహకార సంఘాలను ఎంపిక చేశామన్నారు. ఈ సంఘాల పరిధిలో రైస్‌మిల్లుల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు త్వరలో పంపిస్తున్నట్లు తెలిపారు. రైస్‌మిల్లులను ఏర్పాటు చేసేందుకు నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా రుణాలు పొందుతున్నట్లు ఆయన వివరించాచారు.

(- ఆంధ్రజ్యోతి, నిర్మల్)

ఐటీడీఏ టీచర్లకు ఏకీకృత సర్వీస్ రూల్స్ కల్పించాలని

ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నా

- ఏటీఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి

ఉట్నూర్: రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఐటీడీఏ ప్రాంతాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కూడ ఏకీకృత సర్వీస్‌రూల్స్ కల్పించాలంటూ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఐటీడీఏల ముందు సోమవారం ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నామని ఏటీఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనక రామారావు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉట్నూర్, భద్రాచలం, ఏటూరినాగారం, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఉన్న ఐటీడీఏ ల వద్ద ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. పదోన్నతుల్లో గిరిజనులకు ప్రధాన్యం ఇవ్వాలని అన్నారు. కొన్ని గిరిజనేతర ఉపాధ్యాయ సంఘాల ప్రభుత్వ ఉత్తర్వులను వక్రీకరించి ఐటీడీఏ ఉపాధ్యాయులకు అన్యాయం చేశాయని అన్నారు. గిరిజనేతర ఉపాధ్యాయ సంఘాలు జేఏసీ ముసుగులో గిరిజనుల కోసం పోరాటాలు చేస్తున్నమంటూ వంచిస్తు వస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఐటీడీఏ ఉపాధ్యాయులకు ఏక్రీకృత సర్వీస్‌రూల్స్ వర్తింప చేసి, సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, బదిలీలు, నియామకాలు, పదోన్నతులు జీవో 3 ద్వారా చేపట్టాలని, అన్ని రకాల పదోన్నతులు గిరిజనులకే ఇవ్వాలని, ఆశ్రమ పాఠశాలల్లో, కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్టీలను రెగ్యూలర్ చేయాలని, ఏజెన్సీ ప్రాంతాలలో ఏజెన్సీ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పదవ పీఆర్సీ ప్రకారం సీఆర్టీల వేతనాలు చెల్లించాలని కోరుతూ తలపెట్టే ధర్నాలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కుర్సింగ సూర్యభాన్, కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు అనక దేవేందర్, రాష్ట్ర కార్యదర్శి కోవ నాగోరావు, ప్రతినిధులు తొడసం జంగు, మడావి సుంగులు పాల్గొన్నారు.

అటవీ శాఖ ఉద్యోగాలపై అవగాహన సదస్సు

ఆదిలాబాద్ టౌన్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ బీసీ అభ్యర్థులకు టీఎస్ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఈనెల 28న అటవీ శాఖ ఉద్యోగాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు ఆదిలాబాద్ వారికి, తిరిగి 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్మల్‌లోని నలంద డిగ్రీ కళాశాలలో నిర్వహించబడుతుందని తెలిపారు. అదే విధంగా కొమురం భీం, మంచిర్యాల జిల్లాల వారికి ఈనెల 30న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల్‌లో, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. అదే విధంగా అటవీ శాఖలోని బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, రేంజ్ ఆఫీసర్ ఉద్యోగాలకు నిర్వహించే రాత పరీక్షల కోసం ఉచిత శిక్షణకు అభ్యర్థులు ఈనెల 31లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగానే సివిల్ సర్విస్ ఉచిత శిక్షణ కోసం ఈనెల 28లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఫోన్ నెం.08732-221208, 9949684959 ద్వారా సంప్రదించాలని కోరారు.

ఆదివాసీ సంక్షేమాన్ని మరిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- తెలుగు రాష్ట్రాల్లో ఆదివాసీలకు అన్యాయం
- మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి వీఎస్.కృష్ణ

ఆదిలాబాద్ టౌన్: గడిచిన 2 సంవత్సరాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల సంక్షేమాన్ని మరింత మరిచి పోయాయని, అందువల్లే వారి జీవన విధానం మరి దయనీయంగా మారిందని మానవహక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో మానవహక్కుల వేదిక 6వ ఉమ్మడి జిల్లా మహాసభను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన వీఎస్ కృష్ణ మాట్లాడుతూ రెండు రాష్ట్రాల్లో ఆదివాసీల స్వేచ్ఛపై ఆంక్షలు పెట్టి ప్రభుత్వాలు వారిని అనగదొక్కుతున్నాయ న్నారు. ఏపీలో చంద్రబాబు నాయుడు, తెలంగాణలో కేసీఆర్‌లు ఆదివాసీలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. వీరు ఎక్కువగా పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఆదివాసీలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అంతేకాకుండా సెక్షన్‌లు 144, 30 అమలు చేస్తూ రెండు రాష్ట్రాల్లో పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. శ్రీకాకుళంలోని సీతమ్మపేట వరకు ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలో, విశాఖపట్నం, మంచిర్యాల, ఆసిఫాబాద్‌లలో ఉన్న ఆదివాసీల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వీరికి ప్రభుత్వాలు స్వచ్ఛమైన నీరు అందించక పోవడం వల్ల మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వీరికి వైద్య, విద్య సౌకర్యం లేక పోవడం వల్ల వారి సంక్షేమాన్ని ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయని మండిపడ్డారు. అంతేకాకుండా, టీఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాల విభజన చేయక ముందే ఆదివాసీల పరిస్థితి దయనీయంగా ఉంటే ఇకనైనా తమ బతుకులు మారుతాయని జిల్లాల ఏర్పాటుతో తమ సమస్యలు పరిష్కారమువతాయని అనుకున్న కొత్త జిల్లాలో ఎక్కడా కూడా ఆదివాసీల హక్కులు కాపాడడం లేదని అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అటు 1/70 చట్టం ఊరికే సాధించుకున్నది కాదని వందల సంవత్సరాల పోరాట ఫలితంగా ఆదివాసీలు చట్టాన్ని సాధించుకున్నార న్నారు. పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని మార్చాలని ఎంతో మంది ప్రయత్నాలు చేసిన ఇది మార్చేది కాదని దేశంలో కట్టుదిట్టమైన చట్టం 1/70 అని అన్నారు. అధికారులు కూడా ఈ ప్రయత్నాలను మానుకోవాలని కోరారు. ఇదే విధంగా మంచిర్యాల జిల్లాలో అక్టోబర్ 14, 15న మానవ హక్కుల వేదిక 7వ మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో జిల్లా అధ్యక్షుడు మల్లేష్, ఉభయ రాష్ట్రాల కార్యదర్శి భుజంగ్‌రావ్, ఉభయ రాష్ట్రాల మానవ హక్కుల వేదిక ఉపాధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ



పాల్గొన్న సంఘం నాయకులు

ప్రధాన రహదారులపైనే పశువులు పాగా

ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపైన రాత్రి, పగలు పశువులు రోడ్లపైనే సంచరిస్తుండడంతో పాటు నడిరోడ్డుపైనే పడుకుంటున్నాయి. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశువుల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పశువుల మందలోకి పంపడం లేదు. కనీసం రాత్రి వేళల్లోనైనా ఇళ్లలోకి కొట్టుకుపోయి కట్టేయకుండా రోడ్లపైనే వదిలి పెడుతున్నారు. దీంతో ఈ పశువులు రోడ్లపైనే సంచరిస్తున్నాయి. పశువులు రోడ్లపైనే పరుగులు తీస్తు పోట్లాడుతుండడమే కాకుండా వచ్చిపోయే వాహనాలకు అడ్డు తగులుతున్నాయి.

● వాహనదారులకు తప్పని తిప్పలు

బస్సులు, లారీలు లాంటి వాహనాలు ఢీకొని పలుమార్లు తీవ్ర గాయాలపాలౌతున్నాయి. గతంలో గాయపడిన లేగ దూడలకు బీజేవైఎం ఆధ్వర్యంలో చికిత్సలు చేయించారు. ఈ పశువుల దాటికి పలువురు వాహనదారులు సైతం గాయాలపాలైయ్యారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పంచాయతీ అధికారులు పశువుల యజమానులకు నోటీసులు ఇచ్చినప్పటికీ యజమానుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. ఇప్పటికే ఖానాపూర్ అంతర్గత రోడ్లు ఇరుకుగా ఉన్నాయి. దీతో ట్రాఫిక్ సమస్య తలెత్తుంది. దానికి తోడు పశువులు రోడ్లపై సంచరిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువుల యజమానులపై చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.



రోడ్లపైన సంచరిస్తున్న పశువులు

వేములవాడ గోశాలకు తరలిస్తాం

- ఆసం ఉదయ్, బజరంగ్‌దళ్ జిల్లా విద్యార్థి ప్రముఖ్



ఖానాపూర్ రోడ్లపై పశువులు రాత్రి, పగలు సంచరిస్తూ రోడ్లపైనే పడుకుంటున్నాయి. పగలు వేళలల్లో రోడ్లపై పరుగులు తీస్తుండడంతో శనివారం ఇద్దరు ద్విచక్రవాహనదారులు కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. గతంలో బస్సులు, లారీలు ఢీకొన్నాయి. వారం రోజుల్లో పశువుల యజమానులు, అధికారులు స్పందించకపోతే బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పశువులను వేములవాడ గోశాలకు తరలిస్తాం.

పశువుల యజమానులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం

- డి. శ్రీధర్ పంచాయతీ కార్యదర్శి



పలువురు వ్యక్తులు వారి పశువులను రోడ్లపైకి వదిలిపెడుతున్నారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురౌవుతున్నాయి. గ్రామపంచాయతీ అధికారులు గతంలో పశువుల యజ మానులను హెచ్చరించినప్పటికీ వారు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారు. వీరిపై ఖానాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తాం.

మూడేళ్ల కూతురితో కలిసి తల్లి ఆత్మహత్య

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని పెన్‌గంగా నదిలో దూకి తల్లి మూడు సంవత్సరాల కూతురుతో పాటు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన ఇరు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని దోబికాలనీకి చెందిన స్వప్న(45)కు జైనథ్ మండలంలోని గిమ్మ గ్రామానికి చెందిన గొంటిముక్కుల అమరేశ్వర్‌కు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. చాలా సంవత్సరాల తర్వాత పాప అతిథి జన్మించింది. వారిద్దరి మధ్య కొన్ని రోజులుగా గోడవులు జరుగుతున్నాయి. దాంతో స్వప్న కొన్ని రోజులుగా మానసికంగా బాధపడుతోంది. ఆదివారం స్వప్న కూతురు కలిసి పెన్‌గంగాలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు స్వప్న మృతదేహాన్ని బయటికి తీశారు. పాప మృతదేహం లభించలేదు. సాయంత్రం వరకు గాలింపు చర్యలను చేపట్టారు. తల్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుల్లయ్య తెలిపారు.



స్వప్న మృతదేహం

మొక్కజొన్న పంటకు అడవి పందుల బెడద



ధ్వంసంమైన పంటను చూపుతున్న దృశ్యం

దిలావర్‌పూర్: మొక్కజొన్న పంటకు అడవి పందుల బెడద తీవ్రంగా ఉంది. మండలంలోని ఆయా గ్రామాల్లో మొక్కజొన్న పంటను రైతులు విస్తృతంగా సాగుచేస్తున్నారు. పసుపులో అంతర పంటగా మొక్కజొన్నను వేశారు. చేతికొచ్చిన మొక్కజొన్నపై అడవి పందులు ధ్వంసం చేస్తున్నాయి. పంటరక్షణకు చట్టూ పాతచీరలను కట్టినా ప్రయోజనం లేకుండా పోతోంది. గుంపు లు గుంపులుగా అడవి పందులు వచ్చి పంటను నాశనం చేస్తుండటంతో రైతులు త్రీవంగా నష్టపోతున్నారు. కాల్వ గ్రామానికి చెందిన నర్సయ్య రెండక రాల్లో వేసిన మొక్కజొన్న పంట కంకి వేసే దశలోనే అడవి పందులు నాశనం చేశాయి. పసుపునకు నష్టం వాటిల్లుతోంది. దీంతో కొంత మంది రైతులు మొక్కజొన్నను కోసి పశువులకు మేతగా వేస్తున్నారు. ఎంతో ఆశతో సాగు చేసిన మొక్కజొన్న పంట అడవి పందులకు ఆహారంగా మారుతుండటంతో రైతులు పెట్టిన పెట్టుబడిని నష్టపోతున్నారు. అటవీ శాఖ అధికారులు అడవి పందుల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని మండల రైతులు కోరుతున్నారు.

మామడ: మండలంలోని ఆదర్శనగర్ గ్రామానికి చెందిన మధుకర్‌రెడ్డి అనే యువ రైతుకు చెందిన మొక్కజొన్న పంటను శనివారం రాత్రి అడవి పందులు ధ్వంసం చేశాయి. దాదాపు ఒక ఎకరం పంటను అడవి పందులు నాశనం చేయడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పంట చేతికందే దశలో పందులు పంటను నాశనం చేశాయని, విత్తనాలకు ఏరువులకు తేచ్చిన అప్పులు ఎలా కట్టాలో తెలియడం లేదని రైతు మదుకర్ పేర్కొన్నాడు. ప్రభుత్వ స్పందించి నష్టపరిహారం ఇవ్వాలని విన్నవించాడు.

గణేష్ నిర్వాహకులు పోలీసు సూచనలను పాటించాలి

● ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గణేష్ మండపాలను తనిఖీ చేసిన ఎస్పీ ఎం.శ్రీనివాస్



బందోబస్తు వివరాలను డీఎస్పీని అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ

ఆదిలాబాద్‌టౌన్: వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రతిష్టించిన గణేష్ మండపాలను జిల్లా ఎస్పీ ఎం.శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు. మండపాల వద్ద పరిస్థితులను డీఎస్పీ లక్ష్మినారాయణ, సీఐలు సురేష్, స్వామి, పురుషోత్తంలను అడిగి తెలుసుకున్నారు. కుమ్మరివాడ, శాంతినగర్, బొక్కల్‌గూడ, ఖానాపూర్, కుమార్‌పేట్, అశోక్‌రోడ్డు, జామమజీద్, మహాలక్ష్మివాడ, తిర్పెల్లి, క్రాంతినగర్, భాగ్యనగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో ఎస్పీ తనిఖీ చేశారు. ముఖ్యంగా పట్టణంలో ప్రధాన మజీద్‌లైన ఖానాపూర్, జామామజీద్, కౌసర్ మజీద్, బొక్కల్ గూడ, నేతాజిచౌక్ ప్రాంతాల్లో మహాలక్ష్మివాడ, కుమ్మరవాడ, అశోక్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉన్న మందిరాలలో సైతం పోలీసు పికెట్స్ ఏర్పాటు చేశారు. ప్రతి పికెట్స్‌లో పోలీసు పాయింట్ బుక్‌లను ఏర్పాటు చేశామని, తనిఖీ నిర్వహించే అధికారులు పాయింట్ బుక్‌లో హాజరు నమోదు చేయాలని సూచించారు. ఎటువంటీ ఆవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1787 గణేష్ విగ్రహాలు ప్రతిష్టించారని అందులో 561 సమస్యాత్మక ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించామన్నారు. కేవలం పట్టణంలోనే 402 గణేష్ విగ్రహాలు ఉన్నాయని, అందులో 248 సమస్యాత్మకమైనవి పేర్కొన్నారు. గణేష్ నిర్వాహకులకు పోలీసు సూచనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎ.లక్ష్మి నారాయణ, పట్టణ సీఐలు వి.సురేష్, టి.స్వామి, గ్రామీణ సీఐ కె.పురుషోత్తం, ఏఎస్సై జి.అప్పారావు పాల్గొన్నారు.



గణేష్ మండపాల నిర్వహకులతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్

దొంగ పట్టాతో.. భూమి కబ్జా

జైనథ్: ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంపూర్(టి) గ్రామానికి చెందిన గుంజెల గంగమ్మ బిడ్డ గుంజల వెంకటమ్మ 15 సంవత్సరాల క్రితం మరణించిందని గ్రామానికి చెందిన గణేష్, అశోక్ తెలిపారు. ఆమెకు సంబంధించిన సర్వే నెంబర్ 76/ఏ/ఇ విస్తీర్ణం 5.39 ఎకరా భూమి ఉందన్నారు. వెంకటమ్మకు సంబంధించిన భూమి ఆమె తల్లి గంగమ్మకు చెందవలసి ఉండగా వీఆర్‌వో శారద, ఆర్‌ఐ శ్రీవాణీ, సుదర్శన్, తహసీల్దార్ బొల్లెం ప్రభాకర్ అవినీతికి పాల్పడి అల్లం భూదబాయికి దొంగ పట్టా చేయించి ఇచ్చారన్నారు. గ్రామానికి చెందిన బత్తుల సకారం, చత్తుల కిషన్, ఉట్ల ప్రవీణ్ సాక్ష్యాధారంగా ఎలాంటీ కబ్జలేని విధంగా అల్లం భూదాబాయి పేరు మీద దొంగపట్టా చేశారన్నారు. ఈ విషయంపై ఈ నెల 21న జిల్లా కలెక్టర్‌కు, 19న జిల్లా జేసీకి, ఆదిలాబాద్ ఆర్‌డీవోకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందన్నారు.

భూమి విచారణ చేపడతాం

- తహసీల్దార్ ప్రభాకర్, జైనథ్ మండలం

గుంజల గంగమ్మకు సంబంధించిన సర్వే నెంబర్ 76/ఏ/ఇలో ఉన్న 5.39 ఎకరాల భూమిపై త్వరలో విచారణ చేపడుతాం. బాధితులకు న్యాయం చేస్తాం. సంబధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటాము.

వినాయకుడి లడ్డూ దొంగతనం

ఖానాపూర్ రూరల్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్‌లో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద శనివారం రాత్రి లడ్డు ప్రసాదాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. లడ్డును నవరాత్రుల అనంతరం వేలం వేస్తారు. వినాయక మండపాల వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఆస్పత్రి ఆవరణలో పందుల స్వైరవిహారం



ఆసుపత్రి ఆవరణలో పందుల సముహం

భైంసా: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పందుల బెడద అధికమయ్యింది. పందులు గుంపులుగా ఆసుపత్రి అవరణలో తిరుగుతున్నాయి. ప్రధానంగా ఔట్ పెషెంట్ విభాగం, మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నాన వాటికల ప్రాంతాల్లో వీటి బెడద అధికంగా ఉంది. వాటి వల్ల అంటు వ్యాధులు ప్రభలుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. ఆసుపత్రి నిర్వాహణాధికారులు పందుల సమస్యను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కడుపు నొప్పి భరించలేక విద్యార్థి ఆత్మహత్య



సునీల్ (ఫైల్)

నార్నూర్: ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ మండల కేంద్రంలో చౌహన్ సునిల్(14) విద్యార్థి కడుపునొప్పి భరించక పురుగుల మందు తాగి ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సునిల్ కడుపునొప్పితో బాధపడుతున్నాడు. అది భరించలేక పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ దాదారావు తెలిపారు.

టీమాస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న 'చలో నిర్మల్'



కర పత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

కడెం: తెలంగాణ సామాజి ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ మాస్ ఫోరం) ఆధ్వర్యంలో ఛలో నిర్మల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ అన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కళగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడ్డ తరువాత కూడా కుల దురాహ:కార హత్యలు పెరుగుతున్నాయని, అనేక రూపాల్లో కుల వివక్ష కొనసాగుతుందని ఆరోపించారు. మహిళలపై ఆత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 93శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబిసి మైనార్టీలు సబ్బండ కులాల జనులు అధికంగా ఉన్నారని వారంతా సామాజిక న్యాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చి మూడేళ్లయినప్పటికి సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నందున టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గళం విప్పేందుకు ప్రతి ఒక్కరు సంసిద్దులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఛలో నిర్మల్ కర పత్రాలను ఫోరం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, నాయకులు పసుల రాజలింగం, అశోక్ తదితరులున్నారు.

గణేష్ మండపాలకు ఉచితంగా బల్బులు పంపిణీ

ఇచ్చోడ: మండల కేంద్రంలో గల అన్ని గణేష్ మండపాలకు ఉచితంగా బల్బులను నిమ్మల సంతోష్‌రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఉచితంగా అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్, యువజన సంఘాల నాయకులు పెరుమండ్ల స్వామి, మహేందర్, గిరిజన సంగ ప్రధాన్ పురోహిత్ అధ్యక్షుడు ఆత్రం తిరుపతి, అన్నెల లక్ష్మణ్, రవి, శ్రీనివాస్, పలువురు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ దిశగా యువత

- కాలుష్య నివారణ కోసం ఏటా మట్టి గణపతులను ప్రతిష్ఠిస్తున్న యువజన సంఘాలు

ఇచ్చోడ: పర్యావరణాన్ని పరిరక్షణ దిశగా ముఖ్ర(కె) గ్రామం ప్రజలు ముందుకు వెళ్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం మట్టి గణపతులను మాత్రమే పూజిస్తారు. ఈ సంవత్సరం 155 కుటుంబాలకు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జోగురామన్న మట్టి గణపతులను గ్రామస్తులకు ఒక్కో కుటుంబానికి ఒక్కటి చొప్పున పంపిణీ చేసినట్లు గ్రామ వీడీసీ సభ్యుడు గాడ్డె సుభాష్ ఆంధ్రజ్యోతికి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఒకే ఒక్క మట్టి గణపతిని తయారు చేసి 150 కుటుంబాలకు ఒకే చోట యువతీ యువకులు చేరి భక్తి శ్రద్ధలతో, భక్తీ కీర్తనలతో నిమజ్జనం చేస్తామన్నారు. యువతీ, యువకులు గ్రామ పెద్దలు ఒకే మాట పై ఉంటూ గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు. ఏది ఏమైనా అందరి చూపు ముఖ్ర గ్రామం వైపు ఉండడం గర్వంగా ఉందని గ్రామ ప్రజలు ఆంధ్రజ్యోతికి తెలిపారు.





సిరికొండలో కొలువుదీరిన గణనాథులు

మట్టి గణపతిని ప్రతిష్ఠించిన యూత్ సభ్యులు..

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో యువ చైతన్య యువజన సంఘం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మట్టి గణపతిని ప్రతిష్ఠించారు. యూయూత్ సభ్యులు సైతం వారం రోజుల క్రితం మట్టి వినాయకులను ఏర్పాటు చేయాలని అ వగాహన కల్పించడంతో పాటు, తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. వీరు సైతం మట్టి వినాయకున్ని ప్రతిష్ఠించి పలువురికి ఆదర్శంగా నిలిచారు.

సిరికొండలో కొలువుదీరిన గణనాథులు..

సిరికొండ: మండల కేంద్రం సిరికొండలో గణనాథులు కొలువుదీరారు. భక్తులు, ప్రజలను ఆకర్షించే విధంగా గణనాథులను ప్రతిష్టించారు. కొత్తగా ఏర్పడిన సిరికొండ మండల కేంద్రంలో ఈ సారి వైభవంగా గణేష్ ఉత్సవాలను జరుపుకునేందుకు ప్రజలు, వివిధ సంఘాల నాయకులు ఏర్పాట్లు చేశారు. సిరికొండలో ప్రస్తుతం మూడు గణేష్ విగ్రహాలను ప్రతిష్టించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఒకటి ప్రతిష్ఠించారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో మరోకటి, గిరిజనులు ప్రత్యేకంగా పర్ధాన్ గణేష్ మండలి పేరుతో ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాలు భక్తులను ఎంతో ఆకట్టుకుంటున్నాయి. భక్తులను ఆకట్టుకునే విధంగా గణేష్ మండపాలను ఆకర్షనీయంగా ఆలంకరించారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా ప్రతినిత్యం పూజలు ప్రత్యేక దర్శనాలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు. హనుమాన్ కాలనీలో యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఒకటి, బోయవాడ కాలనీలో నవ యువ సంఘం ఆధ్వర్యంలో మరోకటి గిరిజనుల కాలనీలో పర్ధాన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మరోకటి చొప్పున ఈ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఇవి భక్తులను కనువిందును చేస్తున్నాయి.

కాలభైరవునికి ప్రత్యేక పూజలు

నేరడిగొండ: మండలంలోని వడూర్, గ్రామంలో గల కాల భైరవ ఆలయంలో బావసార్ క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదక్షణలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. కాలభైరవునికి పూజలు ప్రతి ఏటా మట్టితో ప్రతిమను ఏర్పాటు చేయడం బావసార్ క్షత్రీయుల సంస్కృతిలో భాగమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బావసార్ క్షత్రీయ సంఘం నాయకులు అంబేద్కర్ పండరి, మధుల్కర్ రాజేశ్వర్, మధుల్కర్ కిషన్, మధుల్కర్ సత్యనారాయణ, మధుల్కర్ శివకుమార్, దేవిదాస్, గుండాలే ప్రదీప్, సందీప్‌లున్నారు.

ఫిర్యాదుల విభాగానికి అధికారులు హాజరుకావాలి: తహసీల్దార్

తలమడుగు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ఫిర్యాదుల విభాగానికి మండల స్థాయి ఆయా శాఖలాధికారులు తప్పకుండా హాజరుకావాలని తహసీల్దార్ అతికోద్దిన్ కోరారు. వివిధ సమస్యలతో గ్రామీణ ప్రజలు అధికారుల వద్దకు వస్తే సంబంధిత శాఖ అధికారులు లేకపోవడంతో వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. కాగా మండల కేంద్రంలో నిర్వహించే ఫిర్యాదుల విభాగానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదుల విభాగానికి హాజరు కాని అధికారులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

కుంటాల జలపాతం వద్ద మద్యం సేవిస్తే చర్యలు తప్పవు: ఎస్ఐ



మద్యం బాటిళ్లను ధ్వంసం చేయిస్తున్న ఎస్ఐ

నేరడిగొండ: మండలంలోని పర్యాటక కేంద్రమైన కుంటాల జలపాతం వద్ద మద్యం సేవిస్తే చర్యలు తప్పవని నేరడిగొండ ఎస్ఐ వెంకన్న అన్నారు. ఆదివారం కుంటాల జలపాతం వద్ద భద్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పర్యాటకులు మద్యం బాటిళ్లు తీసుకురాగా వారి చేతనే మద్యం బాటిళ్లను ధ్వంసం చేయించారు. జలపాతం తిలకించేందుకు వచ్చి మద్యం సేవించి ప్రాణాలు పోగొట్టుకోవద్దన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. జలపాతం వద్ద అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రతి రోజు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

సేవాలాల్ కమిటీ కార్యవర్గం ఏర్పాటు

బోథ్: మండలంలోని సోనాల గ్రామంలోని రామాలయంలో పలు గ్రామాల ఆధ్వర్యంలో సేవాలాల్ కమిటీ కార్యవర్గాన్ని ఏక గీవ్రంగా ఎన్నుకున్నారు. సోనాల పరిధిలోని సాకెర, సూర్యనగర్, ఘన్‌పూర్, శంకర్‌నాయక్ తాండ, దేవుల నాయక్ తాండ గ్రామాలకు చెందిన పలువురు సత్‌సేవా కమిటీ సభ్యుల సమాక్షంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాథోడ్ విఠల్, ఉపాధ్యక్షుడిగా జాదవ్ గులాబ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా జాదవ్ గణేష్, సహాయ కార్యదర్శిగా రాథోడ్ రాయల్, కోశాధికారిగా జాదవ్ కసల్‌చంద్, ఉపకోశాధికారిగా జెర్ సింగ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆదిమ గిరిజనుల సంస్కృతీ, సంప్రదాయాలను ప్రొత్సహించాలి

బోథ్: ఆదిమ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు గాను ప్రభుత్వం ప్రొత్సహించాలని ఆదిమ గిరిజన నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పార్డి, రాయిసెంటర్ పరిధిలోని 46 గ్రామాల ఆదివాసి నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు ఆదివాసీలు పెట్టింది పేరని అయితే గుస్సాడీలు ప్రదర్శించే సంబరాల కొరకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు. దీని కోసం మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్నలతో పాటు ఎంపీ జి.నగేష్, ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరువ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల్లో దసరా సెలవుల స్థానంలో దీపావళి పండుగకు సెలవులు ప్రకటించాలన్నారు. ఈ విషయమై ఐటీడీఏ పాలక వర్గ సభ్యులు భూమన్నకు విన్నవించారు. ఆదిమ గిరిజనులు దసరా నుంచి కోలాటం ఆటలు ప్రారంభించి దీపావళి వరకు కొనసాగిస్తారన్నారు. ఈ సమావేశంలో పార్డి(బి) సార్మెడి తొడసం బండు, సత్నాపూర్ సార్మెడి భీంరావు, వీటీడీఏ అధ్యక్షుడు తొడసం లక్ష్మణ్, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు జుగ్నక్ విశ్వనాథ్, సొనాల సర్పంచ్ సోయం బాపురావు, రాయిసిడం ఇస్రు, వజ్జర్ సర్పంచ్ ఇమ్రన్ మోతిరాంలున్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆదిమగిరిజనులు

సాయిబాబా ఆలయంలో భక్తుల పూజలు

బోథ్: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ 10వ వార్షికోత్సాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే సాయిబాబాను దర్శించుకొని పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా సాయిబాబా పాదుకలను పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ ఊరేగింపులో మండల కేంద్రానికి చెందిన భక్తులతో పాటు పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులతో పాటు పలు గ్రామాల సాయి సేవా సమితి భక్తులు పాల్గొన్నారు.



ప్రత్యేక ఆలంకరణలో సాయిబాబా

'ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గిరిజనుల మృత్యువాత'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సిరికొండ: ప్రభుత్వం నిర్లక్ష్యం, అసమర్ధత వల్లనే గిరిజనులు మృత్యువాత పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీ వ్రంగా విరుచుకుపడ్డారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎ స్‌కె బషీర్ మాట్లాడుతూ మండలంలో మారుమూల గ్రామాల తో మిలితం చేసి మండలంగా ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయక పోవడం వల్లే గిరిజనులు మృత్యువాత పడుతున్నారన్నారు. ఇచ్చోడ మండలంలోని 4 గ్రామ పంచాయతీలు, ఇంద్రవెల్లి మండలంలోని 3 గ్రామపంచాయతీలు మారుమూల ప్రాంతాల్లో ఉండటం వల్ల వీటిని కలిపి సిరికొండను మండలంగా ఏర్పాటు చేశారన్నారు. కనీసం మండల కే ంద్రానికి రోడ్డు సౌకర్యం కూడా లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల తుమ్మల్‌పాడ్ గ్రామానికి చెందిన గిరిజన బా లిక సకాలంలో వైద్యం అందక మృతి చెందిందని ఇలాంటి సం ఘటనలు మండలంలో అనేక జరుగుతున్నాయని ఆయన దు య్యబట్టారు. మారుమూల గ్రామాల ప్రజలు సిరికొండ మం డల కేంద్రానికి రావడానికి అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంద ని కనీసం వారికి రోడ్డు సౌకర్యం కూడా కల్పించలేదని దుస్థితి టీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింద ని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం గిరిజనులపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు కనీసం రోడ్డు సౌకర్యం కల్పించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ స మావేశంలో కాంగ్రెస్ నాయకులు కైలాస్, రాజన్న, సునిల్, ష బ్బీర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
5
ఆదిలాబాద్
ఆదిలాబాద్ । శుక్రవారం 28 ఆగస్టు 2017
ఆదిలాబాద్ అర్బన్ । ఆదిలాబాద్ రూరల్ । మావల । బేల । జైనథ్

బజార్‌హత్నూర్ విశ్వబ్రాహ్మణ మండల కార్యవర్గం ఎన్నిక

బజార్‌హత్నూర్: విశ్వబ్రాహ్మణ మండల కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు పేర్కొన్నారు. అధ్యక్షుడిగా వడ్ల పండరి, ఉపాధ్యక్షుడిగా తంగేడుపల్లి దిగంబర్, గౌరవ అధ్యక్షుడిగా శేఖర్, కార్యదర్శిగా సామన్‌పెల్లి జగదీశ్వర్, కోశాధికారిగా శ్రీగద్దె శంకర్, సభ్యులుగా చిరంజీవి, సురేష్, రమేష్, గంగాధర్, శంకర్, గణేష్, హనుమండ్లు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

● మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ టౌన్: వినాయకుడి ఉత్సవాలను ప్రతి ఒక్కరు శాంతియుతంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వినాయక మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు కాలి నడకన తిరుగుతు పలు గణేష్ మండపాల వద్ద పూజలు చేశారు. పలు కాలనీలకు వచ్చిన మంత్రికి కాలనీ వాసులు, మహిళలు, చిన్నారులు స్వాగతం పలికారు. అంతే కాకుండా మండపాల వద్ద మంత్రితో పూజ కార్యక్రమాల్లో పాల పంచుకున్నారు. అశోక్ రోడ్డులోని స్వర్ణకారుల వినాయక మండపాన్ని సందర్శించిన మంత్రి, మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని


వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మంత్రి

మనిషా, ఇతర నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు. అదే విధంగా తిర్పెల్లిలో సోమ క్షత్రియ గణపతి, ఆజాద్ గణేష్ మండలిలోని గణనాథునికి పూజలు చేసి హారతులిచ్చారు. అదే కాలనీలోని పలు వినాయకుల మండపాల వద్ద కాలనీ వాసులతో కలిసి పూజలు చేశారు. బ్రాహ్మణవాడలోని భారతీయ విద్యార్థి గణేష్ మండలి వారు ప్రతిష్ఠించిన గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జోగు రామన్న మాటాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు ఎటువంటి అల్లర్లు జరగకుండా చూడాలని, శాంతి యుతంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని మండపాల నిర్వాహకులకు మంత్రి రామన్న సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరే.రాజన్న, ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల, కౌన్సిలర్లు బండారు సతీష్, టీఆర్ఎస్‌నాయకులు శ్రీనివాస్, అందె శ్రీదేవి, జోగు రవి, బాలూరి గోవర్ధన్‌రెడ్డి, జనగం సంతోష్, పలువురు నాయకులు, కార్యకర్త, తదితరులున్నారు.

ట్యాంక్‌బండ్ పై అన్నబావు సాఠె విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

ఆదిలాబాద్‌టౌన్: హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై అన్నబావుసాఠె విగ్రహం ఏర్పాటు చేయాలని మాదిగ, మాదిగ ఉపకులాలు, అగ్‌మాంగ్, మాతాంగి, మోచి, బుడగ జంగాల నాయకులు రాష్ట్ర మంత్రి జోగు రామన్నకు వినతి పత్రం అందించారు. ఆదివారం స్థానిక టీఎన్జీవోస్ భవనంలో నిర్వహించిన అన్నబావు సాఠె 97వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మంత్రి జోగు రామన్నను కలిసి సభ్యులు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై అన్నబావు సాఠె విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడుచుకోవాలి

తలమడుగు: ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడుచుకోవాలని సత్‌సంఘ్ భజన మండలి సమన్వయ సభ్యులు రామగిరి విఠల్ కోరారు. ఆదివారం మండలంలోని బరంపూర్‌లోని వెంకటేశ్వర వినాయక మండపం ఆధ్వర్యంలో నిర్వహించిన సత్‌సంఘ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ యువత చెడు వ్యసనాలకు వెళ్లకుండా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు భక్తి మార్గంలో నడుచుకోవాలని సూచించారు. గత 23 సంవత్సరాలుగా బరంపూర్ యువజన సంఘాలు మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజించడం ఎంతో అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్‌సంఘ్ సభ్యులు మల్లేష్, ప్రతాప్, ఆశన్న, స్వస్తిక్, మురుగు ఆశన్న, ఆదినాథ్, లక్ష్మణ్‌రెడ్డి, ఇందన్నలున్నారు.

సమస్యల పరిష్కారానికి జేసీకి వినతి

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలో ని 16 కేజీబీవీలలోని బోధనేతర సిబ్బంది తమ సమస్యల పరిష్కారం కోసం సమావేశమై సత్వరమే వాటిని పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి ఆదివారం వినతి పత్రం అందించారు. అనంతరం స్థాని క అంబేద్కర్ భవన్‌లో ఏర్పా టు చేసిన సమావేశంలో బోధనేతర సిబ్బంది జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా కుడ్మెత రేణుక, జిల్లా ప్రధాన కార్యదర్శురాలిగా శ్రీవాణి, జిల్లా ఉపాధ్యక్షురాలుగా డి.నాగు, సవిత, త్రివేణి, జిల్లా కోశాధికారిగా అరుణ, జిల్లా కార్యదర్శిగా మేస్రం ఆశాబాయి, జిల్లా సహాయ కార్యదర్శులుగా ఆరే.సుమలత, కె.తిరుమల, జిల్లా కార్య నిర్వాహణాధికారిగా కె.సుజాత, జిల్లా ప్రచార కార్యదర్శిగా జాదవ్ జమునాబాయి, కార్యవర్గ సభ్యులుగా సువర్ణ, పుష్పలత, సవిత, ఎన్.రేణుక, నీలాబాయి, మేఘ, లక్ష్మి, ఎం.లక్ష్మి, రాధా, యశోద, ఉయిక సులోచనలున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్‌టౌన్: మావల మండలం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మావల గ్రామ పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మావల మండల అధ్యక్షుడిగా నీలగిరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఎల్లుల్‌వార్ సురేందర్, కోశాధికారిగా రాగివార్ వేణు, ఉపాధ్యక్షులుగా కన్నాజి కృష్ణంరాజు, సహాయ కార్యదర్శిగా కు ందారపు రమణచారిలు ఎన్నికయ్యారు. ఇందులో భాగంగానే తమపై నమ్మకంతో పదవులు అప్పగించినందుకు సంఘం నిబంధనలకు లోబడి పనులు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ ఎన్నికలకు అధికారులుగా సింగాజి సంతోష్, కన్వీనర్, కోకన్వీనర్‌గా కిష్టయ్య, అంగాజి వెంకటస్వామిలు, సత్య నారాయణలు వ్యవహరించారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం

భలేభలే ద్రాక్ష సాగు..

● ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పూలు, పండ్ల చెట్ల సాగు

బోథ్: మండలంలోని మర్లపెల్లి గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏఎన్ఎంతో పాటు ఆమె భర్త శ్రీనివాస్‌రావు వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలను నాటారు. అయితే తమ పెరటిలో ద్రాక్ష చెట్టును నాటడంతో ద్రాక్ష పండ్లు విరివిగా కాశాయి. అయితే ఈ ప్రాంతంలో ద్రాక్ష పండ్ల చెట్లు లేకపోవడంతో వైద్య సిబ్బంది నాటిన దాక్ష మొక్కలను చూసేందుకు ప్రజలు మొక్కలను ఆసక్తిగా చూస్తున్నారు. ద్రాక్ష మొక్కలతో పాటు పలు రకాల పూల మొక్కలను నాటి పలువురుకి మార్గ దర్శంగా నిలిచారు.


విరివిగా కాసిన ద్రాక్ష పండ్లు

రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు రాణించాలి

● ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాబురావు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలని జూనియర్ కళాశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి బాబురావు అన్నారు. శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ, రోప్‌స్కిప్పింగ్ జట్లకైన క్రీడాకారుల జాబితాను పోటీల కన్వీనర్ హరిచరణ్‌తో కలిసి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు బాగా సాధన చేయాలన్నారు. రోప్ స్కిప్పింగ్ జిల్లాలోనే రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించనున్నందున ఎంపికైన వారికి ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్రపాల్, సాయికుమార్, అమర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలను ఎంపికైన కబడ్డీ క్రీడాకారులు వీరే..

కబడ్డీ బాలుర జట్టుకు ఎం.కాశీనాథ్, జె.గబ్బర్‌సింగ్, టి.శ్రీనివాస్(ఇచ్చోడ), ఆకాశ్ (ఆదిలాబాద్), రాకేష్, డి.కోటేశ్వర్(ముధోల్) స్టాండ్ బైలుగా బి.అంకుష్, పి.ప్రతీక్(ముధోల్)లు, బాలికల విభాగంలో పార్వతి (ఆదిలాబాద్), రవళి, ప్రియాంక, మనీష (సోషల్ వెల్ఫేర్ కాలేజ్ ఆదిలాబాద్), సోని, జ్యోతి (టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ఇచ్చోడ)లున్నారు.


పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

- రోప్‌స్కిప్పింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు వీరే..

పవన్(టీజేసీ ఆదిలాబాద్), షేక్ అక్బర్, సూర్యవంశీ నిధిన్ కుమార్, టి.ఆకాశ్, నందు, బాలికల విభాగంలో ఎస్.అర్పిత, పి.అనీత, రవళి, ప్రియాంక, అవంతిక, సంగీత(సాంఘీక సంక్షేమ కళాశాల ఆదిలాబాద్)లు న్నారు.

గ్రామాల్లోని రజకుల సంఖ్యను గుర్తించాలి: సంఘం జిల్లా అధ్యక్షుడు

బేల: మండలంలోని గ్రామాల్లో ఉన్న రజక కులస్థుల సంఖ్యను గుర్తించాలని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కల దత్తు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రజక కులస్థుల మండల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రజక కులస్థుల కోసం ప్రత్యేక బడ్జెట్ మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మండలంలోని రజక కులస్థులకు కులవృత్తులకే కాకుండా లక్ష రూపాయల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రి జోగు రామన్న దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయంపై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పడం జరిగిందన్నారు. రజక కులస్థులందరూ సంఘటితమై ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని రజక కులస్థుల వివరాల మండల కార్యకర్తల సభ్యులు పూర్తి సమాచారం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎన్.నర్సయ్య, జిల్లా సలహా దారులు ఎన్. నర్సింహులు, పోచ్చన్న, బండి అశోక్, ఎస్. విఠల్, రజక కులస్థులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న చిక్కల దత్తు

గోండి భాష కోసం 8వ షెడ్యూల్ మంజూరు చేయాలి

● రాయిసెంటర్ జిల్లా ఉపాధ్యక్షుడు కోరెంగ దౌలత్ రావు

బేల: కేంద్ర ప్రభుత్వం గోండి భాష లిపి కోసం 8వ షెడ్యూల్‌ను మంజూరు చేయాలని రాయిసెంటర్ జిల్లా ఉపాధ్యక్షుడు కోరెంగ దౌలత్‌రావు అన్నారు. ఈ నెల 11న ఢిల్లీలో నిర్వహించిన గోండ్‌వాన గోండి డిక్షనరి సమ్మేళనానికి వెళ్లి వచ్చిన కోరెంగ దౌలత్ రావు లక్ష్మణ్, గోండ్‌గోవరి జిల్లా గౌరవ అధ్యక్షుడు లోహట్ జనజీలకు ఆదివారం మండలంలోని పోనాల గ్రామంలో రాజ్‌గోండ్ సేవా సమితి, గోండ్‌గోవరి సంఘం నాయకులు పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన సమ్మేళన కార్యక్రమానికి 16 రాష్ట్రాల నుంచి ఆదివాసులు పాల్గొన్నారని గోండి భాష లిపి కోసం 8వ షెడ్యూల్ మంజూరు కొరకై కేంద్ర మంత్రి భగత్‌సింగ్ కులస్తే, కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువెల్ ఒరంల దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. ప్రధాన మంత్రి, రాష్ట్రపతిల దృష్టికి తీసుకెళ్లి 8వ షెడ్యూల్ మంజూరు అయ్యేలా తమ వంతు సహకారం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గిరిజనులు చదువుతో పాటు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని గోండి భాష లిపి కోసం 8వ షెడ్యూల్ మంజూరు చేస్తే గిరిజన ఆదివాసులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రాయి సెంటర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేస్రం వాసుదేవ్, గోండ్ గోవారి సేవా సమితి నాయకులు భలిరాం, రాహత్ భీంరావు, భగవాన్ కాత్లే, ఎంపీటీసీ గెడాం మనోజ్, కె.భీంరావు, ఎం.పరుశురాం, గ్రామస్తులు పాల్గొన్నారు.


సమ్మేళనానికి పాల్గొన్న వారిని సన్మానిస్తున్న నాయకులు

డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన: ప్రజాప్రతినిధులు

ఆదిలాబాద్ టౌన్: ఆదిలాబాద్ నియోజక వర్గంలో చేపడుతున్న 900 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను ఏఎంసీ చైర్మన్ ఆరే.రాజన్న, జోగు ఫౌండేషన్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌లు ఆదివారం పరిశీలించారు. బట్టి సావర్గాం పంచాయతీలోని సర్వే నెంబర్ 72లో నిర్వహిస్తున్న 230 డబుల్ బెడ్ రూం ఇండ్లను సందర్శించి పనులను పరిశీలించారు. పనులలో, ఇళ్ల నిర్మాణాలలో ప్రభుత్వానికి ఎక్కడ చెడ్డ పేరు రాకుండా పనులను నాణ్యవంతంగా చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు. రాష్ట్ర మంత్రి జోగు రామన్న నియోజక వర్గంలో చేపడుతున్న ఈ డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను పకడ్బందీగా నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు భూమన్న, తదితరులున్నారు.


ఇండ్లను పరిశీలిస్తున్న దృశ్యం.

ప్రధాన రహదారులపైనే పశువులు పాగా

ఖానాపూర్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని ప్రధాన రోడ్లపైన రాత్రి, పగలు పశువులు రోడ్లపైనే సంచరిస్తుండడంతో పాటు నడి రోడ్డుపైనే పడుకుంటున్నాయి. దాంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పశువుల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పశువుల మందలోకి పంపడం లేదు. కనీసం రాత్రి వేళల్లోనైనా ఇళ్లలోకి కొట్టుకుపోయి కట్టెయకుండా రోడ్లపైనే వదిలి పెడుతున్నారు. దీంతో ఈ పశువులు రోడ్లపైనే సంచరిస్తున్నాయి. పశువులు రోడ్లపైనే పరుగులు తీస్తు పోట్లాడుతుండడమే కాకుండా వచ్చిపోయే వాహనాలకు అడ్డు తగులుతున్నాయి.

● వాహనదారులకు తప్పని తిప్పలు

బస్సులు, లారీలు లాంటి వాహనాలు ఢీకొని పలుమార్లు తీవ్ర గాయాలపాలౌతున్నాయి. గతంలో గాయపడిన లేగ దూడలకు బీజేవైఎం ఆధ్వర్యంలో చికిత్సలు చేయించారు. ఈ పశువుల దాటికి పలువురు వాహనదారులు సైతం గాయాలపాలైయ్యారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పంచాయతీ అధికారులు పశువుల యజమానులకు నోటీసులు ఇచ్చినప్పటికీ యజమానుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. ఇప్పటికే ఖానాపూర్ అంతర్గత రోడ్లు ఇరుకుగా ఉన్నాయి. దీతో ట్రాఫిక్ సమస్య తలెత్తుంది. దానికి తోడు పశువులు రోడ్లపై సంచరిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువుల యజమానులపై చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.


రోడ్లపైన సంచరిస్తున్న పశువులు

వేములవాడ గోశాలకు తరలిస్తాం

- ఆసం ఉదయ్, బజరంగ్‌దళ్ జిల్లా విద్యార్థి ప్రముఖ్



ఖానాపూర్ రోడ్లపై పశువులు రాత్రి, పగలు సంచరిస్తూ రోడ్లపైనే పడుకుంటున్నాయి. పగలు వేళలల్లో రోడ్లపై పరుగులు తీస్తుండడంతో శనివారం ఇద్దరు ద్విచక్రవాహనదారులు కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. గతంలో బస్సులు, లారీలు ఢీకొన్నాయి. వారం రోజుల్లో పశువుల యజమానులు, అధికారులు స్పందించకపోతే బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పశువులను వేములవాడ గోశాలకు తరలిస్తాం.

పశువుల యజమానులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం

- డి. శ్రీధర్ పంచాయతీ కార్యదర్శి



పలువురు వ్యక్తులు వారి పశువులను రోడ్లపైకి వదిలిపెడుతున్నారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురౌవుతున్నాయి. గ్రామపంచాయతీ అధికారులు గతంలో పశువుల యజ మానులను హెచ్చరించినప్పటికీ వారు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారు. వీరిపై ఖానాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తాం.

మూడేళ్ల కూతురితో కలిసి తల్లి ఆత్మహత్య

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని పెన్‌గంగా నదిలో దూకి తల్లి మూడు సంవత్సరాల కూతురుతో పాటు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటన ఇరు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని దోబికాలనీకి చెందిన స్వప్న(45)కు జైనథ్ మండలంలోని గిమ్మ గ్రామానికి చెందిన గొంటి ముక్కుల అమరేశ్వర్‌కు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. చాలా సంవత్సరాల తర్వాత పాప అతిథి జన్మించింది. వారిద్దరి మధ్య కొన్ని రోజులుగా గోడవులు జరుగుతున్నాయి. దాంతో స్వప్న కొన్ని రోజులుగా మానసికంగా భాదపడుతోంది. ఆదివారం స్వప్న కూతురు కలిసి పెన్‌గంగాలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు స్వప్న మృతదేహాన్ని బయటికి తీశారు. పాప మృతదేహం లభించలేదు. సాయంత్రం వరకు గాలింపు చర్యలను చేపట్టారు. తల్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుల్లయ్య తెలిపారు.


స్వప్న మృతదేహం

మొక్కజొన్న పంటకు అడవి పందుల బెడద


ధ్వంసంమైన పంటను చూపుతున్న దృశ్యం

దిలావర్‌పూర్: మొక్కజొన్న పంటకు అడవి పందుల బెడద తీవ్రంగా ఉంది. మండలంలోని ఆయా గ్రామాల్లో మొక్కజొన్న పంటను రైతులు విస్తృతంగా సాగుచేస్తున్నారు. పసుపులో అంతర పంటగా మొక్కజొన్నను వేశారు. చేతికొచ్చిన మొక్కజొన్నపై అడవి పందులు ధ్వంసం చేస్తున్నాయి. పంటరక్షణకు చట్టూ పాతచీరలను కట్టినా ప్రయోజనం లేకుండా పోతోంది. గుంపు లు గుంపులుగా అడవి పందులు వచ్చి పంటను నాశనం చేస్తుండటంతో రైతులు త్రీవంగా నష్టపోతున్నారు. కాల్వ గ్రామానికి చెందిన నర్సయ్య రెండక రాల్లో వేసిన మొక్కజొన్న పంట కంకి వేసే దశలోనే అడవి పందులు నాశనం చేశాయి. పసుపునకు నష్టం వాటిల్లుతోంది. దీంతో కొంత మంది రైతులు మొక్కజొన్నను కోసి పశువులకు మేతగా వేస్తున్నారు. ఎంతో ఆశతో సాగు చేసిన మొక్కజొన్న పంట అడవి పందులకు ఆహారంగా మారుతుండటంతో రైతులు పెట్టిన పెట్టుబడిని నష్టపోతున్నారు. అటవీ శాఖ అధికారులు అడవి పందుల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని మండల రైతులు కోరుతున్నారు.

మామడ: మండలంలోని ఆదర్శనగర్ గ్రామానికి చెందిన మధుకర్‌రెడ్డి అనే యువ రైతుకు చెందిన మొక్కజొన్న పంటను శనివారం రాత్రి అడవి పందులు ధ్వంసం చేశాయి. దాదాపు ఒక ఎకరం పంటను అడవి పందులు నాశనం చేయడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పంట చేతికందే దశలో పందులు పంటను నాశనం చేశాయని, విత్తనాలకు ఏరువులకు తేచ్చిన అప్పులు ఎలా కట్టాలో తెలియడం లేదని రైతు మధుకర్ పేర్కొన్నాడు. ప్రభుత్వ స్పందించి నష్టపరిహారం ఇవ్వాలని విన్నవించాడు.

గణేష్ నిర్వాహకులు పోలీసు సూచనలను పాటించాలి

● ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గణేష్ మండపాలను తనిఖీ చేసిన ఎస్పీ ఎం.శ్రీనివాస్


బందోబస్తు వివరాలను
డీఎస్పీని అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ

ఆదిలాబాద్‌టౌన్: వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రతిష్టించిన గణేష్ మండపాలను జిల్లా ఎస్పీ ఎం.శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు. మండపాల వద్ద పరిస్థితులను డీఎస్పీ లక్ష్మినారాయణ, సీఐలు సురేష్, స్వామి, పురుషోత్తంలను అడిగి తెలుసుకున్నారు. కుమ్మరివాడ, శాంతినగర్, బొక్కల్‌గూడ, ఖానాపూర్, కుమార్‌పేట్, అశోక్‌రోడ్డు, జామమజీద్, మహాలక్ష్మివాడ, తిర్పెల్లి, క్రాంతినగర్, భాగ్యనగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో ఎస్పీ తనిఖీ చేశారు. ముఖ్యంగా పట్టణంలో ప్రధాన మజీద్‌లైన ఖానాపూర్, జామామజీద్, కౌసర్ మజీద్, బొక్కల్ గూడ, నేతాజిచౌక్ ప్రాంతాల్లో మహాలక్ష్మివాడ, కుమ్మరవాడ, అశోక్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉన్న మందిరాలలో సైతం పోలీసు పికెట్స్ ఏర్పాటు చేశారు. ప్రతి పికెట్స్‌లో పోలీసు పాయింట్ బుక్‌లను ఏర్పాటు చేశామని, తనిఖీ నిర్వహించే అధికారులు పాయింట్ బుక్‌లో హాజరు నమోదు చేయాలని సూచించారు. ఎటువంటీ ఆవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1787 గణేష్ విగ్రహాలు ప్రతిష్ఠించారని అందులో 561 సమస్యాత్మక ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించామన్నారు. కేవలం పట్టణంలోనే 402 గణేష్ విగ్రహాలు ఉన్నాయని, అందులో 248 సమస్యాత్మకమైనవి పేర్కొన్నారు. గణేష్ నిర్వాహకులకు పోలీసు సూచనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎ.లక్ష్మి నారాయణ, పట్టణ సీఐలు వి.సురేష్, టి.స్వామి, గ్రామీణ సీఐ కె.పురుషోత్తం, ఏఎస్సై జి.అప్పారావు పాల్గొన్నారు.


గణేష్ మండపాల నిర్వహకులతో
మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్

దొంగ పట్టాతో.. భూమి కబ్జా

జైనథ్: ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంపూర్(టి) గ్రామానికి చెందిన గుంజెల గంగమ్మ బిడ్డ గుంజల వెంకటమ్మ 15 సంవత్సరాల క్రితం మరణించిందని గ్రామానికి చెందిన గణేష్, అశోక్ తెలిపారు. ఆమెకు సంబంధించిన సర్వే నెంబర్ 76/ఏ/ఇ విస్తీర్ణం 5.39 ఎకరా భూమి ఉందన్నారు. వెంకటమ్మకు సంబంధించిన భూమి ఆమె తల్లి గంగమ్మకు చెందవలసి ఉండగా వీఆర్‌వో శారద, ఆర్ఐ శ్రీవాణీ, సుదర్శన్, తహసీల్దార్ బొల్లెం ప్రభాకర్ అవినీతికి పాల్పడి అల్లం భూదబాయికి దొంగ పట్టా చేయించి ఇచ్చారన్నారు. గ్రామానికి చెందిన బత్తుల సకారం, చత్తుల కిషన్, ఉట్ల ప్రవీణ్ సాక్ష్యాధారంగా ఎలాంటీ కబ్జలేని విధంగా అల్లం భూదాబాయి పేరు మీద దొంగపట్టా చేశారన్నారు. ఈ విషయంపై ఈ నెల 21న జిల్లా కలెక్టర్‌కు, 19న జిల్లా జేసీకి, ఆదిలాబాద్ ఆర్‌డీవోకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందన్నారు.

భూమి విచారణ చేపడతాం

- తహసీల్దార్ ప్రభాకర్, జైనథ్ మండలం

గుంజల గంగమ్మకు సంబంధించిన సర్వే నెంబర్ 76/ఏ/ఇలో ఉన్న 5.39 ఎకరాల భూమిపై త్వరలో విచారణ చేపడుతాం. బాధితులకు న్యాయం చేస్తాం. సంబధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటాము.

వినాయకుడి లడ్డూ దొంగతనం

ఖానాపూర్ రూరల్: నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్‌లో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద శనివారం రాత్రి లడ్డు ప్రసాదాన్ని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. లడ్డును నవరాత్రుల అనంతరం వేలం వేస్తారు. వినాయక మండపాల వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఆస్పత్రి ఆవరణలో పందుల స్వైరవిహారం

భైంసా: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పందుల బెడద అధికమయ్యింది. పందులు గుంపులుగా ఆసుపత్రి అవరణలో తిరుగుతున్నాయి. ప్రధానంగా ఔట్ పెషెంట్ విభాగం, మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నాన వాటికల ప్రాంతాల్లో వీటి బెడద అధికంగా ఉంది. వాటి వల్ల అంటు వ్యాధులు ప్రభలుతున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. ఆసుపత్రి నిర్వాహణాధికారులు పందుల సమస్యను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


ఆసుపత్రి ఆవరణలో పందుల సముహం

కడుపు నొప్పి భరించలేక విద్యార్థి ఆత్మహత్య

నార్నూర్: ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ మండల కేంద్రంలో చౌహన్ సునిల్(14) విద్యార్థి కడుపునొప్పి భరించక పురుగుల మందు తాగి ఆత్మహ త్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సునిల్ కడుపునొప్పితో బాధపడుతున్నాడు. అది భరించలేక పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ దాదారావు తెలిపారు.


సునీల్ (ఫైల్)

టీమాస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న 'చలో నిర్మల్'

కడెం: తెలంగాణ సామాజి ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ మాస్ ఫోరం) ఆధ్వర్యంలో ఛలో నిర్మల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ అన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కళగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడ్డ తరువాత కూడా కుల దురాహ:కార హత్యలు పెరుగుతున్నాయని, అనేక రూపాల్లో కుల వివక్ష కొనసాగుతుందని ఆరోపించారు. మహిళలపై ఆత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 93శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబిసి మైనార్టీలు సబ్బండ కులాల జనులు అధికంగా ఉన్నారని వారంతా సామాజిక న్యాయం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చి మూడేళ్లయినప్పటికి సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నందున టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గళం విప్పేందుకు ప్రతి ఒక్కరు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఛలో నిర్మల్ కర పత్రాలను ఫోరం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్, నాయకులు పసుల రాజలింగం, అశోక్ తదితరులున్నారు.


కర పత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్నేహితులే షస్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమాను బంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

అభివృద్ధికి నోచుకోని నేతకాని కార్మికులు

● రాష్ట్ర హైకోర్టు జీపీ రత్నం రాజేశ్ నేత

బెల్లంపల్లి టౌన్: రాష్ట్రంలో నేతకాని కులస్థులు అభివృద్ధికి నోచుకోవడంలేదని, వారికి జరుగుతున్న అన్యాయాన్ని తిప్పికొట్టేందుకు సంక్షేమ పథకాలు అందేలా చూసేందుకు ప్రతి ఒక్క నేతకాని కులస్థుడు సంఘటితమై పోరాటాలకు సిద్ధం కావాలని రాష్ట్ర హైకోర్టు జీపీ రత్నం రాజేశ్ నేత పిలుపునిచ్చారు. ఆదివారం బెల్లంపల్లి మండలం భట్వాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ నేతకాని ఇన్‌కర్ మహర్ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 15 లక్షల మంది నేతకాని కులస్థులు జీవిస్తున్నారని వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు అంటే మాల, మాదిగలు కాదని అట్టడుగు పేదరికంతో జీవనం సాగిస్తూ నేటికి ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా జీవిస్తున్న నేతకాని కార్మికులు సైతం దళితులే అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, జిల్లాల్లో దాదాపు 8లక్షల మంది అడవి ప్రాంతాల్లో గిరిజనులతో



భట్వాన్‌పల్లి గ్రామంలో జెండా ఆవిష్కరిస్తున్న హైకోర్టు జీపీ రత్నం రాజేశ్ నేత

కలిసి కడుపేదరిక జీవితాలు గడుపుతున్నారని తెలిపారు. ఇప్పటి వరకు పాలించిన పాలకులు నేతకాని కులస్థుల సంక్షేమం కోసం కృషి చేయలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాడి నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో నేతకాని ఇన్‌కర్ మహర్ కులానికి చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులతో పేదరిక జీవితాలు గడుపుతున్నారని తెలిపారు. తెలంగాణలోని ఏజెన్సీ గ్రామాల్లో 1/70 చట్టం అమలవుతున్న ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్నప్పటికీ ఇదే ప్రాంతంలో గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందుతుండగా ఎస్సీలైన నేతకానిలకు ఎలాంటి పథకాలు అందక పేదరికంలో ఉంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని నేతకాని మహర్ కులస్థులను ఐక్యం చేసి హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి బహిరంగ సభ నిర్వహించి సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు జాడి బాల్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రవీందర్, రాష్ట్ర కార్యదర్శి నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు రాజం, మండల అధ్యక్షుడు హరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్, ఆసిఫాబాద్, నిర్మల్, భద్రాద్రి, జనగాం, పెద్దపల్లి, ఆదిలాబాద్, జిల్లాల సంఘం అధ్యక్షుడు రవీందర్, దుర్గం కుమార్, రాంబాబు, విశ్వనాథ, గంగన్న, శ్రీనివాస్, బెల్లంపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నేతకాని కులస్థులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

● బీజేపీ జిల్లా కోశాధికారి డీవీ దీక్షితులు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చెన్నూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరవేయాలని భారతీయ జనతాపార్టీ జిల్లా కోశాధికారి డీవీ దీక్షితులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చుకొని తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫసల్‌బీమా యోజనను ప్రవేశ పెడితే ఇక్కడ తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చేందుకు సైనికుడిలా పని చేయాలని కోరారు. 2019 ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి తిరుగులేదన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు చల్ల రాంరెడ్డి, రెవెళ్లి మహేష్, నాయకులు చల్ల భాస్కర్‌రెడ్డి, గోనె పోచిరెడ్డి, జాడి పోచన్న, రాపర్తి వెంకటేశ్వర్, పొన్నం లస్మాగౌడ్, తిరుపతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

30న జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

మంచిర్యాల క్రైం: జోనల్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలను ఈ నెల 30న బాలుర మైదానంలో నిర్వహించనున్నామని ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ రేని రాజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనాలని, ఈ పోటీల్లో అండర్ - 14, 17బాల బాలికలకు ఎంపిక పోటీలు స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్‌కు ఉదయం 10 గంటలకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ 9440765485, 9030804811లకు సంప్రదించాలని తెలిపారు.

రేపు స్విమ్మింగ్ ఎంపిక పోటీలు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్విమ్మింగ్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ రేని రాజయ్య తెలిపారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనాలని, అండర్ -14, 17 విభాగాలలో ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

● ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు జాడి రాజన్న

జన్నారం: సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకుడు జాడి రాజన్న అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల బతుకులు మారుతాయని ఆశించిన ఉద్యోగులకు గడ్డుకాలమే ఏర్పడిందన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విద్రోహ దిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ఎన్నో రకాలుగా ఉద్యమాలు చేపడుతున్నా ప్రభుత్వం పరిష్కారం దిశగా పని చేయడంలేదని అన్నారు. అందుకోసమే తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఏర్పడిందని, సీపీఎస్ రద్దు చేసే వరకు ఉద్యమం తీవ్రతరం చేస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2004, సెప్టెంబర్ 1న పాత విధానాన్ని



సమావేశంలో మాట్లాడుతున్న జాడి రాజన్న

రద్దు చేసి సీపీఎస్ విధానాన్ని 653, 654, 655 జీఓలను విడుదల చేసిందని, అందుకే సెప్టెంబర్ 1ని ఉద్యోగ ఉపాధ్యాయులకు విద్రోహ దినంగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా జాతీయ పెన్షన్ విధానాన్ని కొనసాగించేందుకు అంగీకారం తెలుపుతూ పీఎఫ్‌ఆర్‌డీఏ ఒప్పంద పత్రంపై సంతకాలు చేసిందన్నారు. ఇటీవల చనిపోయిన, రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల ఉద్యోగుల కుటుంబాలకు కనీసం గ్రాట్యూటీ, జీపీఎఫ్, కుటుంబ పెన్షన్ అందక ఇబ్బందులు పడుతూ గౌరవప్రదమైన జీవితాన్ని కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జెల్లపెల్లి బాపు, టీఎస్‌సీపీఎస్‌టీపీ సాహిత్య కార్యదర్శి సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇంద నేపల్లి రాజలింగు, రాష్ట్ర నాయకులు బుక్య రాజు, తదితరులు పాల్గొన్నారు.

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో
సాధించే
విజయం కంటే..
సత్యంతో సాధించే
పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్నమాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?
మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.
లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▸ ....
2. వియోనిగం ▸ ....
3. భాతంసుప్ర ▸ ....
4. చాపంయతి ▸ ....

చుక్కలు కలపండి



ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ ఆదర్శం

● నిరుపేద మహిళ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం
● ఈ నెల 30న గృహ ప్రవేశం

బెల్లంపల్లి టౌన్: సామాజిక మాధ్యమాలు కేవలం సరదా కోసమే కాదు, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచేందుకూ వేదికలా ఉపయోగపడుతున్నవి. ఫేస్‌బుక్‌లో స్నేహితులంతా కలిసి ఓ నిరుపేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చిన తీరు, ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నది. బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీకి చెందిన 'మైహార్ట్‌బీట్' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సుదర్శన్, కల్పన పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదే బస్తీకి చెందిన పుష్ప అనే మహిళ, తన చిన్నకూతురుతో కలిసి పూరి గుడిసెలో అనేక సంవత్సరాలుగా బతుకుతున్నది. వర్షం వస్తే తడవడం తప్ప వేరే గత్యంతరం లేకుండా పోయింది. దీనిని గమనించిన సుదర్శన్, తాను ఇంటి నిర్మాణానికి సహకరిస్తానని అభయమిచ్చాడు. తన దగ్గర ఉన్న రూ. 26వేలతో నిర్మాణం ప్రారంభించాడు. మిగిలిన మొత్తం కోసం జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన రమేశ్ అనే తన ఫేస్‌బుక్ ఫ్రెండ్‌ని ఆశ్రయించాడు. ఆయన ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ మధ్య ఈ విషయం చర్చకు పెట్టాడు. 20మంది మిత్రులంతా ఏకమై, రూ.లక్షా అరవైవేలు సేకరించి, పుష్ప ఖాతాలో జమ చేశారు. ఆమొత్తంతో పుష్ప ఇల్లు దాదాపు 98 శాతం పూర్తి కాగా, మరో 2 శాతం పనులు మిగిలి ఉన్నాయి. ఈ నెల 30న గృహప్రవేశం చేయనున్నారు. ఈ సందర్భంగా తనకు ఆర్థిక సహాయం చేసిన సుదర్శన్ దంపతులు, రమేశ్‌కు పుష్ప కృతజ్ఞతలు తెలిపింది.



ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ సహకారంతో నిర్మించిన ఇల్లు

వారి సహాయం మరువలేను

- నక్కపట్ల పుష్ప



నాకు ముందూ వెనుకా ఎవరులేరు. కూలి పనిచేసుకుంటూ మా చెల్లె కూతురిని పోషిస్తున్నాను. ఇల్లు కట్టుకోలేని దయనీయ స్థితిలో గుడిసెలో నివసిస్తున్నాను. మైహార్ట్‌బీట్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సుదర్శన్ కల్పన దంపతులు, ఫేస్‌బుక్ స్నేహితుల ద్వారా రూ. 1.60 లక్షలతో ఇల్లు నిర్మించి ఇచ్చారు. వారి రుణం జన్మలో తీర్చుకోలేను.

ఇప్పటికి ఏడుగురు పేదలకు ఇండ్లు నిర్మించాం..

- రమేశ్



ఫేస్‌బుక్ ద్వారా స్నేహితులతో సంబంధాలు కొనసాగిస్తూ, వారి సాయంతో ఇప్పటివరకు ఏడుగురు నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చాం. 24 మందికి ఇతర్రత్రా ఆర్థిక సహాయం చేశాం. ఇటీవల బెల్లంపల్లికి చెందిన సుదర్శన్‌తో పరిచయం ఏర్పడి, నక్కపట్ల పుష్పకు ఆర్థిక సాయం అందజేశాం.మా స్నేహితుల సహకారం మరువలేనిది.

ఫేస్‌బుక్ స్నేహం వల్లే..

- సుదర్శన్, మైహార్ట్ బీట్ సేవా సంస్థ వ్యవస్థాపకులు



ఫేస్‌బుక్ స్నేహం వల్లే ఇది సాధ్యమైంది. జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన రమేశ్ సహకారంతో పుష్పకు రూ. 1.60 లక్షలతో ఇల్లు నిర్మించి ఇచ్చాం. సామాజిక మాధ్యమాలు చెడుకే కాదు, మంచికీ ఉపయోగపడతాయనేందుకు ఇదే ఉదాహరణ.



మొక్కుబడిగా నైతికవిద్య

● అటకెక్కిన వినూత్న కార్యక్రమాలు ● అలంకారప్రాయంగా నిజాయతీ పెట్టెలు

భైంసా : విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిన వినూత్న కార్యక్రమాలు అటకెక్కుతున్నాయి. ప్రారంభంలో చక్కని ఫలితాలు కనిపించినా, అధికారులు, ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్ల క్రమేణా కనుమరుగువుతున్నాయి. విద్యార్థుల్లో స్నేహభావం, నిజాయతీ పెంపొందించేందుకు చేపట్టిన తపాలా, నిజాయతీపెట్టెలు అలంకారప్రాయంగా దర్శనమిస్తుండగా, పొదుపును అలవర్చే సంచాయిక కొన్ని పాఠశాలలకే పరిమితమైంది.

నైతిక విలువలు పెంచడమే లక్ష్యంగా..

ముథోల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో 320కిపైగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలున్నాయి. ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించాలనే లక్ష్యంతో విద్యాశాఖ అధికారులు పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈక్రమంలో బోధనోపకరణాలతో తరగతి గదులను ఆకర్షణీయగా తీర్చిదిద్దారు. వర్ణమాల, గుణింతాలు, నీతి సూక్తులను గోడలపై రాయించారు. విద్యార్థుల మధ్య స్నేహానికి తపాలా పెట్టెలు, నిజాయతీని అలవర్చేందుకు నిజాయతీ పెట్టెలు ఏర్పాటు చేశారు. పొదుపు గొప్పతనాన్ని నేర్పేలా సంచాయికను అమలు చేశారు. గ్రంథాలయాలను ఏర్పాటుచేసి, బాలసాహిత్యాన్ని విద్యార్థులకు అందుబాటులో ఉంచారు.

నిర్లక్ష్యంతో నీరుగారిన లక్ష్యం..

- పొదుపు ఆవశ్యకతను తెలియజేసే సంచాయిక కొన్ని పాఠశాలల్లోనే మొక్కుబడిగా సాగుతున్నది.
- విద్యార్థుల పేరిట తపాలా కార్యాలయాల్లో ఖాతాలు తెరిచి వారు దాచుకున్న సొమ్మును జమచేసిన ఉపాధ్యాయులు, తర్వాత మరచిపోవడంతో సంచాయిక అటకెక్కింది.
- ప్రతిరోజూ తరగతి గదిలో జరిగిన సంఘటనలు, ఉపాధ్యాయులు బోధించిన తీరు, మధ్యాహ్న భోజన పథకం పరిస్థితి.. తదితర అంశాలపై విద్యార్థులు ఉత్తరాల రూపంలో అందరి దృష్టికి తెచ్చేందుకు ఏర్పాటుచేసిన తపాలా పెట్టెలను తెరిచే నాథుడే లేకుండా పోయాడు. దీంతో పలు చోట్ల లేఖలు రాసినా స్పందన లేకుండా పోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



భైంసా► కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన నిజాయితీ పెట్టె

- పాఠశాలల్లో దొరికిన వస్తువులను పొగొట్టుకున్న వారికి సులభంగా అందించేందుకు నిజాయతీ పెట్టలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాటి జాడ లేకుండా పోయింది. పరిశుభ్రత, ఆరోగ్యంలాంటి అంశాలపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన బాల సంఘాలు కనుమరుగయ్యాయి.

పకడ్బందీగా అమలు చేయాలి

- సి. శంకర్, అధ్యక్షులు, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు, భైంసా



నైతిక విలువలకు పాఠశాల దశలోనే పునాదులు పడాలి. తోటివారితో స్నేహపూర్వకంగా మెలగడం, పెద్దలను గౌరవించడం, పొదుపు, నీతి నిజాయతీ, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి. ఈ దిశగా ఉపాధ్యా యులు కృషి చేయాలి. విద్యాధికారులు ప్రారంభించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలుచేయాలి.

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
CCPL మల్టీప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
తాళ్లూరి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా ఎ/సి - చింతల్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
హైటెక్ ఎ/సి - మాదాపూర్

జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్
సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట
నాగేంద్ర ఇంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం

కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
రంగ భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP.,

నార్నూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	94923 52102
ఎంపీడీవో	94408 65894
ఎస్సై	94409 00661
ఎంఈవో	94411 25098
కరెంట్ ఎఈ	83339 23870
పీఆర్ ఏఈ	94908 77719
ఎవో వ్యవసాయ శాఖ	72888 94052
వెటర్నరి డాక్టర్	85009 15156
ఆర్‌డబ్లుఎస్ ఎఈ	94917 70672
ఎపీవో, ఈజీఎస్	80966 04191
డాక్టర్ శ్రీనివాస్, నార్నూర్ పిహెచ్‌సీ	98497 32157

చినుకు పడితే..రోడ్లన్నీ చిత్తడే!

- అభివృద్ధికి అమడ దూరంలో గిరిజన గ్రామాలు
- పట్టించుకోని అధికారులు

జర దేఖో!!


చిత్తడిగా మారిన సోనాపూర్ రోడ్డు


బురదమయంగా మారిన కల్లూరి గూడ రోడ్డు

ఉట్నూర్: మండలంలోని గ్రామీణ గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి అమడ దూరంలో ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారు.. చిన్న చినుకు పడితే చాలు రోడ్లన్ని చిత్తడిగా మారుతున్నాయి.. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకోవల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మారుమూల గ్రామాల ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు గ్రామీణ ప్రాంతాల గిరిజనులు ఆరోపిస్తున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం, ఐటీడీఏ ద్వారా రోడ్లు నిర్మిస్తున్నప్పటికీ గిరిజన గ్రామాల రోడ్లపై కేవలం అంతంత మాత్రంగా పనులు చేయడంతో రోడ్లు వర్షాలు పడితే బురదమయ ంగా మారి నడవడానికి సైతం ఇబ్బందిగా తయారవుతున్నాయి. మండలంలోని సోనాపూర్, పాటగూడ, రాజుగూడ, దొంగచింత, కల్లూరిగూడెం, సుద్దగూడ, మత్తడిగూడ, రాంపూర్, చిన్నుగూడలతో పాటు తేజాపూర్, చె రువుగూడెం, నర్సాపూర్(జే), హీరాపూర్ లాంటి తదితర గ్రామాలకు ఉన్న రోడ్లు వర్షాలు పడితే బురదమయంగా మారుతున్నాయి. ఈ గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతి చిన్న పనికి ఉట్నూర్‌కు రావాల్సిందే. అటవీ ప్రాంతాల్లో వంట చెరుకు సేకరించి కొలాం గిరిజనులు కాలినడకన ఉట్నూర్ చేరుకొని కట్టెలు అమ్ముకొని తమకు కావాల్సిన నిత్యావసర సరుకులను కొనుగోలు చేసి తిరిగి ఇండ్లకు వెళ్తూంటారు. ఇదే మాదిరి బీర్సాయిపేట భూపేటకు చెందిన గిరిజనులు తడకలు అల్లుకోని ఉట్నూర్ చేరుకొని తాము తెచ్చిన తడకలను అమ్ముకొని సరుకులు తీసుక వెళ్తూంటారు. దీంతో సరైన రోడ్డు సౌకర్యం లేక పోవడంతో గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న లొద్దిగూడ, తాండ గిరిజన గ్రామాల్లో సైతం రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. చిన్న చిన్న వర్షాలకు సైతం రోడ్లన్ని బురదమయంగా మారే పరిస్థితులు నె లకొన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల గిరిజన ప్రజలు కోరుతున్నారు.

రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి..



ప్రతి యేటా వర్షాకాలంలో తమ గ్రామానికి ఉన్న రోడ్లు బురదమయంగా మారుతున్న అధికారులు కాని, ప్రజాప్రతి నిధులు కాని పట్టించుకోవడం లేదు. ఎన్నికల్లో ఓట్ల కోసం వస్తున్న ప్రజాప్రతినిధులు తమ పాట్లు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

-ఆత్రం సీతాబాయి, లొద్దిగూడ

నేడు జిల్లా కేంద్రంలో ర్యాలీ


మాట్లాడుతున్న జాదవ్ చంద్రకాంత్

ఉట్నూర్ రూరల్: జాక్టో ఆధ్వర్యంలోని 16 ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యలో సీపీఎస్ రద్దు కోసం నిర్వహిస్తున్న ధర్నాకు మద్ధత్తుగా సోమవారం జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నామని టీఎస్ టీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ చంద్రకాంత్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న జాక్టో ఆధ్వర్యంలో చేపడుతున్న మహా దీక్షకు టీఎస్ టీటీఎఫ్ సంపూర్ణ మద్ధత్తు ఉంటుందన్నారు. జిల్లాలోని టీఎస్‌టీటీఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో ర్యాలీకి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు జాదవ్ జితేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు రాథోడ్ సుభాష్, జాదవ్ మురళి, జాదవ్ సంతోష్, ఆడే గోకుల్‌లు పాల్గొన్నారు.

మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ..

ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా పోస్టర్లను రాష్ట్ర కార్యదర్శి జాదవ్ శ్రీకాంత్ ఆదివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జితేందర్, చంద్రకాంత్, సుభాష్, మురళీ, రవీందర్, జైవంత్, వసంత్‌రావు, కైలాస్, మనోజ్, మేఘనాథ్, గోకుల్,బాదిరావు, గోపాల్‌లు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి పీహెచ్‌సీకి మహర్దశ

- పెరుగనున్న పడకల సంఖ్య, ఆధునిక సౌకర్యాల ఏర్పాటు


ఇంద్రవెల్లి పీహెచ్‌సీ

ఇంద్రవెల్లి: గ్రామీణ ప్రజలకు వైద్య సేవలందిస్తున్న పీహెచ్‌సీలు మరింత సేవలందించుటకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా సాధారణ చికిత్సలు చేయడంతో పాటు ప్రసూతీలు చేయుటకు 24 గంటలు సేవలు అందిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు పడకల స్థాయి పెంచడంతో పాటు ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. ఎంపికైన పీహెచ్‌సీలో 24 గంటలు ప్రసూతీ సేవలు అందించే ఇంద్రవెల్లి పీహెచ్‌సీ ఉంది. గత ఏడాది అత్యధిక ప్రసూతీలు నిర్వహించి జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచింది. ఈ పథకంలో పడకల సంఖ్య పెరగడంతో పాటు ఆధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. పీహెచ్‌సీ రూ. 10లక్షల 20వేలు ఖర్చు చేయనుంది. వీటిలో 10 పథకాలు పెంచడంతో పాటు గర్భిణీల కోసం ప్రసవ గది, బర్న్ పాయింటింగ్ గదితో పాటు నాల్గు పథకాలు ఏర్పాటు చేయనున్నారు. జననీ సురక్షయోజన కింద పీహెచ్‌సీలోనీ బాలింతలకు వంటలు చేయడానికి వంటగది, సిబ్బంది కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయనున్నారు.

ఆస్పత్రిలో పెరిగిన ప్రసవాల సంఖ్య..

సురక్షిత కాన్పులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం పీహెచ్‌సీలో ప్రసూతి అయిన వారికి కేసీఆర్ కిట్ పంపిణీ చేపట్టేంది. ఇది ప్రారంభమైన జూన్ రెండవ తేదీ నుంచి ఇప్పటి వరకు 80కి పైగా ప్రసూతీలు చేసి ఇంద్రవెల్లి పీహెచ్‌సీ జిల్లాలోని పీహెచ్‌సీలలో ముందు వరుసలో ఉంది.

'కోటి మంది ఆదివాసీలతో పార్లమెంట్‌ను ముట్టడిస్తాం'

ఇంద్రవెల్లి: ఆర్టికల్ 5, 6ను పకడ్బందీగా అమలు చేయాలనే డిమాండ్‌తో మిషన్-2018 కార్యక్రమం కోటి మంది ఆదివాసీలతో పార్లమెంట్ ముట్టడి చేస్తామని జై ఆదివాసీ యువశక్తి (జేఏవైఎస్) తెలంగాణ ప్రచార కార్యకర్తలు ఆడ హన్మంత్‌రావు, మేస్రం ఆనంద్‌లు ప్రకటించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆదివాసీ అమర వీరుల స్మారక స్థూపం వద్ద పలువురు ఆదివాసీ నాయకులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ముందుగా వారు స్థూపం ఆదివాసుల ఆయుధం అయిన విల్లంబులను పెట్టి సాంప్రదాయ పూజలు చేసి అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ 1950 గజిట్‌తో ఆర్టికల్ 342లో 9 తెగలు మాత్రమే ఆదివాసులు గుర్తించడం జరిగిందన్నారు. జాతీయ స్థాయిలో ఆదివాసులందరిని ఏకం చేసి జై ఆదివాసీ యువశక్తి(జేఏవైఎస్)ఆధ్వర్యంలో 2018లో కోటి మంది ఆదివాసులు పార్లమెంట్ ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ అమర వీరుల సాధన సమితి అధ్యక్షుడు పుర్క బాపురావు, నాయకులు గోడ్రు, కోట్నాక్ బారిక్‌రావు, మడావి సంభు, గణేష్, లచ్చులు పాల్గొన్నారు.

టీకాల పంపిణీని వేగవంతం చేయాలి

- డీడీఎంహెచ్‌వో వసంత్‌రావు


మాట్లాడుతున్న డీడీఎంహెచ్‌వో

ఉట్నూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మీజిల్స్ రూబెల్లా కార్యక్రమాన్ని వేగవంతం చేసి వంద శాతం టీకాలు పూర్తి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జాదవ్ వసంత్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఆయన తన కార్యాలయంలో సూపర్‌వైజర్‌లు, హెల్త్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. గాదిగూడ, నార్నూర్, పిట్టబొంగరం, శ్యాంపూర్, ఝరి, దంతన్‌పల్లి, హస్నాపూర్ పీహెచ్‌సీల పరిధిలో ఇప్పటి వరకు కేవలం 42 శాతం టీకాలు పూర్తి అయ్యాయన్నారు. గాదిగూడ, పిట్టబొంగరం పీహెచ్‌సీల పరిధిలో ఎంఆర్ టీకాల కార్యక్రమం నత్తనడకన ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం నుంచి ప్రతి పీహెచ్‌సీ పరిధిలో ఐదు వందల నుంచి వెయ్యి మంది పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేసే సిబ్బందిపై చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అధికారులు బుక్కా వెంకటేశ్వర్లు ఉర్కుందబాయి, గోకుల్‌లు పాల్గొన్నారు.

బతుకమ్మ పాటల వీడియో చిత్రీకరణ


బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఉట్నూర్: శ్రీనిధి, శ్రీజా ప్రొడక్షన్ ఆధ్వర్యంలో స్థానిక కళాకారులు రూపొందిస్తున్న బతుకమ్మ పాటల వీడియో చిత్రీకరణ కార్యక్రమాన్ని లక్కారం సర్పంచ్ మర్సుకోల తిరుపతి క్లాప్ కొట్టి ప్రా రంభించారు. ఆదివారం మండలంలోని లక్కారం హనుమాన్ మందిరం ఆవరణలో బతకమ్మ పాటల వీడియో చిత్రీకరణ షూటింగ్ నిర్వహించగా లక్కారం, ఘన్‌పూర్, దేవనగర్ గ్రామాలకు చెందిన మహిళలతో బతకమ్మ ఆట, పాటలు పాడించారు. డైరెక్టర్ ఆశీష్, కోరియోగ్రాఫర్ ప్రశాంత్‌లతో పాటు సింగర్స్ సుష్మ, రవి కిరణ్, పూజ, రాజమణి, కెమెరామెన్ సోయం రత్నం, పెందూర్ జంగు, సౌండ్ ఇంజనీర్ జయశీలన్, పాఠశాల రచయిత రంజిత్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీనివాస్, పూజారి రమాకాంత్, మర్సుకోల సరస్వతి, పంద్రజైవంత్‌రావు, లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

హలో.. హలో..

ఇంద్రవెల్లి అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	..	94910 53528
ఆర్‌ఐ	..	96766 04915
ఏంపీడీవో	..	97044 11940
ఏపీవో,ఈజీఎస్	..	80966 04177
ఏఈ, పీఆర్	..	98662 03058
ఏఈ, ఆర్‌డబ్లుఎస్	..	99483 60734
ఏఫ్ఆర్వో	..	7382600324
ఎపీఎం ఐకేపీ	..	9491043528
మెడికల్ ఆఫీసర్ (పిట్టబొంగరం)	..	97051 24381
ఏఈ, ట్రాన్స్‌కో	..	94408 11702
ఏఈ ఎంఐ	..	83330 84230
ఎస్‌ఐ	..	94409 00660
అగ్రికల్చర్‌ఆఫీసర్	..	72888 94053
ఎంఈవో	..	94934 33739
ఏఈఐటీడీఏ	..	73826 27394
ఈవో ఆర్డీ	..	96769 54985
ఈవో గ్రామపంచాయతీ	..	94402 62687

ఉట్నూర్ ఐటీడీఏ అధికారుల ఫోన్ నెంబర్లు

ప్రాజెక్టు అధికారి	..	94909 57007
ఏపీవో(జనరల్)	..	80968 65452
పరిపాలన అధికారి	..	94409 02142
మేనేజర్	..	94409 02143
ఏపీడీ	..	94409 02191
ఈఈ (టీడబ్ల్యూ)	..	94911 99669
డిప్యూటీ ఈఈ	..	9440140901
డీడీ, టీడబ్ల్యూ	..	94909 57034
డీడీ సూపరింటెండెంట్	..	94907 06834
ఏడీఎంహెచ్‌వో	..	94943 14320



PRASADS	ఎ/సి - 1.15,4.15,10.45
PVR	ఎ/సి - 1.35,7.20,10.20
PVR	బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR	- పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR	10.30,2.20,4.30,7.35,10.45
INOX	ఎ/సి - 2.00,4.35,10.15
INOX	ఎ/సి - కాచిగూడ 1.55,8.10
BIG Cinemas AMEERPET	అమీర్‌పేట్ - 1.40,7.40
BIG Cinemas SHAMEERPET	ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis	కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis	ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis	ఎ/సి - 1.30,10.20
Cine Planet	కొంపల్లి 10.50,7.00,10.20
	దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN	ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN	- కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN	- అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA	రాధిక - కాప్రా 4.45,10.30
BVK MULTIPLEX	ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN	శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN	ఎ/సి - నిజామాబాద్
SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
	ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15

గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30

టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM

గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కెజేఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		



అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి | Cinépolis - కూకట్‌పల్లి

BIG Cinemas AMEERPET - అమీర్‌పేట్ | Cine Planet - కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్

తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్

శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్

విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం

ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ

GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

11.00,2.00,6.00,9.00

PRASADS	ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45		ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
PVR	మాదాపూర్ 10.30,1.20,7.10,10.50	ASIAN	ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
PVR	ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35		లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
PVR	ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50	ASIAN	- కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
PVR	10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM	ASIAN	ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
INOX	బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20	ASIAN RADHIKA	రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
INOX	కాచిగూడ - 12.35,5.10,10.00PM	ASIAN	గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
BIG Cinemas AMEERPET	ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40	Cinetown	సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
BIG Cinemas SHAMEERPET	ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55	ASIAN	షెహన్ షా - చింతల్ 11.30,2.45
Cinépolis	11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM	ASIAN	- హన్మకొండ 10.30,4.40,7.05
Cinépolis	11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM	GEETHA ASIAN	- నిజామాబాద్ 10.40, 4.40PM
Cinépolis	11.10, 8.00 తమిళ్: 4.50,10.30	SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI	ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45		ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
Cine Planet	సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM		
	దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30		

BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30

SVC మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00

గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00

మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మీ - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System


PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	ASIAN - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ఇసిఐఎల్ - 2.15,9.15	Cinetown - మియాపూర్ 2.30PM
ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారాహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
Cinépolis - అత్తాపూర్ 7.35PM		

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	రంగ ఎ/సి - కోదాడ
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	**ఆదిలాబాద్**
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	మహేశ్వరి - ఆదిలాబాద్
ఖమ్మం	**నిజామాబాద్**	బాబా - నారాయణ్‌పేట్	శ్రీనివాస - మంచిర్యాల
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	నారాయణ ఎ/సి - నిర్మల్
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	పరమేశ్వరి - కొత్తకోట	**మెదక్**
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	**నల్గొండ**	సీతారామ ఎ/సి- సిద్దిపేట
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	తిరుమల ఎ/సి- నల్గొండ	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	శ్రీనివాస - మిర్యాలగూడ	మోహన్ -జహీరాబాద్
		తిరుమల - సూర్యాపేట్	**రంగారెడ్డి**
		వసుంధర - భువనగిరి	లక్ష్మి ఎ/సి - తాండూర్
			భవాని ఎ/సి - పరిగి

RAGHUVARAN IS BACK
నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15

కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00

సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM

సెన్సేషన్ ఇస్నోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM


నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

CINEPRIDE మూసాపేట్ 11.00,2.30,9.30	SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	ASR Swapna కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	GLOBAL CINEMAS
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా - చింతల్
AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతీమ - కరీంనగర్
SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

అన్నీ వ(మ)ట్టి మాటలే!



శ్రీ ఆదిత్యా రెసిడెన్సీ కాలేజ్ రోడ్‌లో మట్టి గణేశుడికి మొక్కుతున్న చిన్నారులు



ఐబీ వద్ద మట్టి గణేశుడికి నమస్కరిస్తున్న స్థానికులు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల ద్వారా పర్యావరణ కాలుష్యం సహా అనేక అనర్థాలు తలెత్తుతున్నందున మట్టి వినాయకులనే ఏర్పాటుచేయాలని అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ఎంత ప్రచారం చేసినా గణపయ్య భక్తులు, భజనమండళ్లు, ఉత్సవ కమిటీలు పట్టించుకోలేదు.

'ఆంధ్రజ్యోతి' మంచిర్యాల మొత్తం గాలించగా సామూహిక పూజల కోసం ఏర్పాటుచేసిన మట్టివిగ్రహాలు కేవలం రెండుమాత్రమే దర్శనమిచ్చాయి. ఆ ఫొటోలే ఇవ్వి..

- ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, మంచిర్యాల

మబ్బే కమ్మేసిందిలే..!



కాగజ్‌నగర్-ఆసిఫాబాద్ వెళ్లే ప్రధాన రహదారి

కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్మేసింది. దీంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చింది. పూర్తి స్థాయిలో కారు చీకట్లు కమ్మేటట్లు మబ్బులు వచ్చాయి. - కాగజ్‌నగర్

గణనాథునికి 108 రకాల నైవేద్యాలు

● ప్రత్యేక పూజలు చేసిన మహిళలు

కాగజ్‌నగర్ టౌన్ : కాగజ్‌నగర్ పట్టణంనౌగాం బస్తీలోని గణేశ్ మండలి నిర్వాహకులు ఆదివారం 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. మండలి ఆధ్వర్యంలో 10 సంవత్సరాలుగా గణనాథుడి విగ్రహాన్ని వార్డులో ప్రతిష్ఠిస్తున్నారు. ఈ సందర్భంగా మార్కండేయ కమిటీ ఆధ్వర్యంలో 108 రకాలతో కూడిన నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



గణేశునికి సమర్పించిన 108 రకాల నైవేద్యాలు

ఆశాజనకంగా వర్షాలు

● ఎల్లంపల్లిలోకి వరద నీరు



కళకళలాడుతున్న ఎల్లంపల్లి ప్రాజెక్ట్



నీటి మునిగిన గూడెం పాత వంతెన

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) : జిల్లాలో రెండురోజులుగా వర్షాలు ఆశాజనకంగా కురుస్తున్నాయి. ఆదివారం జిల్లాలో సగటున 11.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జన్నారంలో అత్యధికంగా 43.2మిల్లీమీటర్లు, దండేపల్లిలో 4.6, లక్షెట్టిపేటలో 4.8, మంచిర్యాలలో 3.4, జైపూర్‌లో 2, చెన్నూర్‌లో 32.2, కోటపల్లిలో 28.6, భీమినిలో 0.8, కాసిపేటలో 22.2, నెన్నెలలో 12.4, వేమనపల్లిలో 1.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. మందమర్రి, తాండూర్, భీమారం, నస్పూర్, కన్నెపల్లి తదితర మండలాల్లో చినుకుపడలేదు. ఆగస్టు 27 నాటికి సాధారణ వర్షపాతం 796 మిల్లీమీటర్లు కాగా, ఇప్పటివరకు కేవలం 503.4 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. మొత్తంగా 37 మిల్లీమీటర్ల లోటు వర్షపాతం నమోదైంది.

● ఎల్లంపల్లిలో పెరుగుతున్న నీటిమట్టం

ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చిచేరుతున్నది. దీని నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా, ఆదివారం తెల్లవారుజాము వరకు 13.80 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

'కార్మికుల హక్కుల పరిరక్షణ హెచ్‌ఎంఎస్‌తోనే సాధ్యం'

యైటింక్లయిన్ కాలనీ: హెచ్‌ఎంఎస్‌తోనే కార్మికుల హక్కుల పరిరక్షణ సాధ్యమని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం ఓసీపీ-3 కృషిభవన్‌లో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపుసంఘంగా హెచ్‌ఎంఎస్‌నే గెలిపించాలన్నారు. యాజమన్యం ఎత్తుగడలను ఎదుర్కొనగల సామర్థ్యం తమకు మాత్రమే ఉన్నదన్నారు. టీబీజీకేఎస్‌ను గెలిపిస్తే అన్‌ఫిట్ ఆపరేటర్లను డీప్రమోట్ చేసినా పట్టించుకోలేదన్నారు. జేబీసీసీఐ సమావేశాల్లో కార్మికులందరికీ న్యాయం జరిగే ఒప్పందాన్ని తీసుకొస్తామన్నారు. ఆపరేటర్లకు 2 లక్షలు, డిసిగ్నేషన్‌ల వారికి 80వేల వరకు ఏరియర్స్ ఇప్పిస్తామని రియాజ్ పేర్కొన్నారు. రిటైర్డ్ కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించే ఒప్పందం కుదిరిందన్నారు. టీబీజీకేఎస్‌లో అంతర్గత తగాదాలతో జేసీసీ సమావేశాలను సైతం నిర్వహించక అనేక సమస్యలు పెండింగ్ పడ్డాయని ఆయన ఆరోపించారు. టీబీజీకేఎస్ గ్రూప్ తగాదాలను చక్కదిద్దలేని ప్రజాప్రతినిధులు గనుల మీదకు వస్తే ప్రశ్నించాలని సూచించారు. ప్రాతినిధ్య సంఘంగా ఆర్జీ-1,2 కార్మికులకు పూర్తిన్యాయం చేశామన్నారు. గుర్తింపు సంఘంగా హెచ్‌ఎంఎస్‌ను గెలిపిస్తే సింగరేణిని ప్రవేట్‌పరం కాకుండా అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఈగేట్‌మీటింగ్‌లో దశరథం, వీరస్వామి, ప్రతాప్‌రావు, రామయ్య, తిరుపతి, సోమయాజు లు, సత్యనారాయణరెడ్డి, ఆరిఫ్‌లు పాల్గొన్నారు.



ఓసీపీ-3 గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రియాజ్‌అహ్మద్

'ఏఐటీయూసీ హయాంలో కార్మికులకు నష్టం'

మందమర్రి రూరల్: సింగరేణిలో మూడుసార్లు గెలిచిన ఏఐటీయూసీ కార్మికులకు చేసింది ఏమీ లేదని వారి హయాంలోనే కార్మికులు నష్టపోయారని హెచ్‌ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్‌అహ్మద్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటీ యూసీ హయాంలో గోల్డెన్‌హ్యాండ్ షేక్‌తో సుమారు 22వేల మంది కార్మికులను బయటకు పంపారని ఆరోపించారు. బొగ్గుబావులు మూత పడుతున్నా పట్టించుకోలేదన్నారు. ట్రేడ్స్‌మెన్ హెల్పర్ల కోసం 33 రోజులు సమ్మె చేస్తే యాజమాన్యంతో కుమ్మక్కైన ఏఐ టీయూసీ నాయకులు ఆ సమ్మెను నీరు గార్చారన్నారు. రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ పొత్తుపెట్టుకొని కార్మికులను మోసం చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. వారి పట్ల కార్మికులు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. కోల్‌కట్టర్ కార్మికులకు పాత పద్ధతిలోనే టార్గెట్‌తో సంబంధం లేకుండా ఇన్సెంటివ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

హెచ్‌ఎంఎస్ ఎప్పుడు కార్మికుల పక్షాన ఉంటుందని, గుర్తింపు ఎన్నికల్లో ఆదరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ భోనల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ జీవన్‌జోయెల్, బ్రాంచ్ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్, లక్ష్మణ్, నారాయణ, చంద్రమోహన్, మైనొద్దీన్, పాషా, సంపత్, రాజనర్సు, శ్రీకాంత్, రాజనర్సు, మల్లేష్,కుమార్, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్‌కు ఎన్నికల్లో గుణపాఠం తప్పదు

● ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

మందమర్రి: టీబీజీకేఎస్‌కు గుర్తింపు సంఘం ఎన్నికల్లో గుణపాఠం తప్పదని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం స్దానిక ఏఐటీయూసీ కార్యాలయంలో టీబీజీకేఎస్‌కు చెందిన బొంతు ప్రసాద్, కంది శ్రీనివాస్, ఆవుల రాజయ్య, కే చంద్రమౌళి, ఎన్ నాగేశ్వర్‌రావు తదితరులు ఏఐటీయూసీలో చేరారు. వీరందరికి యూనియన్ కండువాలు కప్పి సీతారామయ్య సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులకు అనేక హక్కులు సాధించి పెట్టింది తమ యూనియన్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు టీబీజీకేఎస్ ఒరగపెట్టింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. కార్మికులకు సంబంధించిన ప్రధాన డిమాండ్‌ల సాధన కోసం తమ యూనియన్ రాజీలేని పోరాటాలు చేస్తోందని పేర్కొన్నారు. వారసత్వ ఉద్యోగహక్కుతో పాటు ఇతర డిమాండ్ల సాధన ఏఐటీయూసీతోనే సాధ్యమని కార్మికులు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. కార్మికులు ప్రధాన హక్కుల సాధనకు తాము ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో తప్పకుండా తమ యూనియన్ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కమిటి ఉపాధ్యక్షుడు పీ బానుదాస్, బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సుదర్శన్, అన్ని గనుల డిపార్ట్‌మెంట్‌ల ఫిట్ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.